Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
PRAJA TELEVISION
The People's Favour
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 214 | హైదరాబాద్ | ఆదివారం 28 జూన్ 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-
Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



## భారత్ బంధం బలోపేతం

### సీషెల్స్ పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీ

### 194 ఏళ్ల జొనాథన్ తాబేలుకు ఆహారం అందజేత

### వాహనాలు, రేడియల్ బోట్ల అందజేసిన ప్రధాని

విక్టోరియా, జూన్ 27: సీషెల్స్ సముద్ర భద్రత, అభివృద్ధి భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి భారతదేశం కట్టుబడి ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పునరుద్ఘాటించారు. శనివారం ఉదయం మూడు రోజుల పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ సీషెల్స్‌లోని విక్టోరియా నగరానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పాట్రిక్ హెర్మిని ప్రధాని మోదీకి ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రవాస భారతీయులు ప్రధానికి ఘనంగా స్వాగతం పలికారు. సీషెల్స్‌లో 29న జరిగే 50వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొంటారు. ప్రవాస భారతీయుల స్వాగతం అనంతరం ప్రధాని మోదీ ఆ దేశాధ్యక్షుడు పాట్రిక్ హెర్మినితో కలిసి జాతీయ వృక్షశాస్త్ర

- మిగతా 2వ పేజీలో



# ఇక దూకుడే


## స్పీడు పెంచే దిశగా ప్రభుత్వం అడుగులు

- ఫలితాల సాధనకు ఇక రెండేళ్లే సమయం
- చివరి ఆరు నెలలంతా ఎన్నికల హడావుడే
- అందుకే పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి
- భారీ మార్పులు చేపడుతున్న సీఎం రేవంత్
- సమర్థులైన అధికారులకు పాలనా పగ్గాలు
- కాబోయే సీఎస్ సంజయ్‌జాజుకు దిశానిర్దేశం

**ప్రభుత్వం తాను తలచింది చేయాలన్నా, చేసింది చెప్పాలన్నా, వచ్చే ఎన్నికల కోసం సిద్ధం కావాలన్నా.. రెండేళ్లలోనే చేయాలి. దీంతో ఈ రెండేళ్ల సమయం రేవంత్ సర్కారుకు అత్యంత కీలక దశ కానుంది. చేపట్టిన పథకాలకు పూర్తి స్థాయి ఫలితాలు రాబట్టాల్సిన అనివార్యత ఏర్పడింది. ఇందుకోసం సమర్థ అధికార యంత్రాంగం అవసరమని భావించిన సర్కారు భారీ మార్పులు చేసింది.**

హైదరాబాద్, జూన్ 27: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గేరు మార్చి.. స్పీడు పెంచబోతోంది. పాలనను టాప్‌గేర్‌లో పెట్టబోతోంది. ప్రతిపక్షాల విమర్శలకు ఫుల్‌స్టాప్ పెట్టేలా, ప్రజలకు మరింత దగ్గరయ్యేలా వ్యూహరచన చేస్తోంది. తాను చేపట్టిన ప్రతిష్ఠాత్మక పథకాలకు పూర్తి స్థాయి ఫలితాలు సాధించే దిశగా చర్యలు తీసుకోబోతోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఇప్పటికి రెండున్నరేళ్లు పూర్తయింది. ఎన్నికలకు ఇంకా మిగిలింది మరో రెండున్నరేళ్లే. చివరి ఆరు నెలల్లో అంతా ఎన్నికల హడావుడే ఉంటుంది. అంటే.. ప్రభుత్వం తాను తలచింది చేయాలన్నా, చేసింది చెప్పాలన్నా, వచ్చే ఎన్నికల కోసం సిద్ధం కావాలన్నా.. రెండేళ్లలోనే చేయాలి. దీంతో ఈ రెండేళ్ల సమయం రేవంత్ సర్కారుకు అత్యంత కీలక దశ కానుంది. చేపట్టిన పథకాలకు పూర్తి స్థాయి ఫలితాలు రాబట్టాల్సిన అనివార్యత ఏర్పడింది. ఇందుకోసం సమర్థ అధికార యంత్రాంగం అవసరమని భావించిన సర్కారు శుక్రవారం భారీ మార్పులు చేసింది. పథకాల అమలులో సమర్థుడైన ఐఏఎస్ సంజయ్ జాజును సీఎస్‌గా నియమించింది. సీఎంవోలోనూ మార్పులు చేసింది. జూలై మొదటి పక్షంలో మరిన్ని

- మిగతా 2వ పేజీలో



## రేవంత్ తెలంగాణను ముంచే

# ముంపు మేస్త్రీ

### కర్ణాటక, ఏపీ కలిసి తెలంగాణను ముంచుతుంటే..అడ్డుకోకుండా వారితో కలిసి సంబురాలా?: హరీశ్

హైదరాబాద్, జూన్ 27: సీఎం రేవంత్ రెడ్డి.. గుంపు మేస్త్రీ అయితే తమకు అభ్యంతరం లేదని.. కానీ తెలంగాణను ముంచే ముంపు మేస్త్రీ కావొద్దని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. కర్ణాటకలో జరిగిన తుంగభద్ర డ్యాంకు కొత్త క్రస్ట్ గేట్ల ప్రారంభోత్సవంలో మూడు రాష్ట్రాల సీఎంలు సమావేశమై ఒప్పందం చేసుకున్నారని, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ కలిసి తెలంగాణను ముంచుతుంటే.. ఆయా రాష్ట్రాల సీఎంలతో కలిసి రేవంత్ రెడ్డి సంబురాలు చేసుకోవడం సరికాదని విమర్శించారు. ఆర్డీఎ?సకు ఎగువన కర్ణాటక ప్రభుత్వం 35 టీఎంసీల సామర్థ్యంతో నవేలి జలాశయం నిర్మిస్తున్నదని, మరోవైపు ఆర్డీఎ?సకు దిగువన సుంకేసుల బ్యారేజీకి ఎగువన 20 టీఎంసీలతో గుండ్రేవుల ప్రాజెక్టు చేపడుతోందన్నారు. కర్ణాటక, ఏపీ రెండు రాష్ట్రాలు కలిసి 35 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునేలా ప్రాజెక్టులు నిర్మిస్తే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. దీనివల్ల శ్రీశైలం

- మిగతా 2వ పేజీలో



## విరాళాల చోరీ సిగ్గుచేటు

### ఆలయ ట్రస్టు ప్రజల నమ్మకం, విశ్వాసాన్ని కోల్పోయింది

### నిధుల తస్కరణపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక విమర్శలు

వయోనాడ్, జూన్ 27: అయోధ్యలోని రామ మందిరం విరాళాల దొంగతనం, దుర్వినియోగం సిగ్గుచేటని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రజల నమ్మకం, విశ్వాసాలను కోల్పోవడమేనని విమర్శించారు. వయోనాడ్ కలెక్టరేట్‌లో జరిగిన సమావేశం అనంతరం విరాళాల తస్కరణపై శనివారం మీడియాతో మాట్లాడారు. ఈ విషయంపై సమగ్రమైన, పారదర్శకమైన విచారణ జరపాలని డిమాండ్ చేశారు. భక్తులు సమర్పించే విరాళాలకు భద్రపరిచేవారిదే బాధ్యత అని, వారినే జవాబుదారీగా చేయాలని డిమాండ్ చేశారు. కిందిస్థాయి ఉద్యోగులు మాత్రమే సీసీ టీవీ కెమెరాలను స్విచ్ ఆఫ్ చేసి వేలకోట్ల విలువైన కానుకలను తారుమారు చేస్తారా? అని భద్రతా లోపాలను ఎత్తిచూపారు. నిందితులపై నిష్పక్షపాత విచారణ చేపట్టి బాధ్యులను న్యాయస్థానంలో నిలబెట్టాలన్నారు. అసలు ఈ మొత్తం వ్యవహారంలో ఏం జరిగింది? ఎలా జరిగింది? ఎందుకు జరిగిందోననే విషయాన్ని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం సమగ్ర విచారణ చేయాలని ఎంపీ ప్రియాంకగాంధీ వాద్రా డిమాండ్ చేశారు.



## ఫార్మా సిటీ మారదు

### అక్కడి భూములపై మాకు స్పష్టమైన విధానం ఉంది
### 'రియల్'దందా చేస్తే చట్టం ఒప్పుకోదు..
### బీఆర్ఎస్ ఊరుకోదు.. రేవంత్ మాటలు వింటే నష్టపోతరు
### భూములు గుంజుకోవడమే ఆయన పని
### రాష్ట్రంలో రేవంత్ ఫ్యూచర్‌కే దిక్కులేదు
### కేసీఆర్ నిర్మించిన కమాండ్ కంట్రోల్ సెంటర్ అద్భుతం
### మేఘాలయ ముఖ్యమంత్రి మెచ్చుకున్నరు
### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, జూన్ 27 : ఫార్మాసిటీ భూములపై బీఆర్ఎస్‌కు స్పష్టమైన విధానం ఉందని, ఆనా డు భూసేకరణ కేవలం ఫార్మాసిటీ కోస మే జరిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. అక్కడ జూ పార్క్ పెడుతాం, డేటా సెంటర్ ఏర్పాటు చేస్తాం, రియల్ ఎస్టేట్ దందా చేస్తాం, మా అల్లుడికి, తమ్ముడికి

- మిగతా 2వ పేజీలో



# ఆశలు సమాధి!

## వెనెజువెలాలో శిథిలాల కిందే వేలాది మంది

- వారు ప్రాణాలతో బయటపడటం కష్టమేనంటున్న సహాయక బృందాలు
- మరోసారి 4.7 తీవ్రతతో ప్రకంపనలు

కరాకస్/న్యూఢిల్లీ, జూన్ 27: వెనెజువెలాలో భూకంపంతో కుప్పకూలిన భవనాల శిథిలాల్లో చిక్కుకున్నవారు ప్రాణాలతో బయటపడటంపై ఆశలు సన్నగిల్లుతున్నాయి. సహాయక చర్యలు ముమ్మరంగానే సాగుతున్నా.. భారీ భవనాల శిథిలాలను తొలగించేందుకు అవసరమైన యంత్రాలు, పరికరాలు అందుబాటులో లేకపోవడం, సహాయక బృందాలు సరిపడా లేకపోవడం, స్వల్పస్థాయిలో ప్రకంపనలు వస్తుండటం ఇబ్బందిగా మారింది. విదేశాల నుంచి రెస్క్యూ బృందాలు వచ్చినా ఏమాత్రం సరిపోని పరిస్థితి నెలకొంది. మరోవైపు సమయం గడుస్తున్న కొద్దీ(ఇప్పటికే మూడు రోజులైంది) బాధిత కుటుంబాల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. భూకంపం అనంతరం శనివారం సాయంత్రం వరకు 1,430 మృతదేహాలను వెలికితీయగా, ఇంకా 51 వేల మంది ఆచూకీ లభించడం లేదని అధికారవర్గాలు వెల్లడించాయి. శిథిలాల కింద నుంచి సుమారు 300 మందిని ప్రాణాలతో కాపాడినట్టు తెలిపాయి. శిథిలాల కింద చిక్కుకున్నవారు ఇంకా జీవించి ఉండటం కష్టమేనని సహాయక సిబ్బంది చెబుతున్నారు. వందలాది మంది తమవారి ఆచూకీ కోసం శిథిలాల వద్ద కన్నీళ్లతో ఎదురుచూస్తున్నారు.

### మళ్లీ ప్రకంపనలతో ఆందోళన

వెనెజువెలాలో స్థానిక కాలమానం ప్రకారం శుక్రవారం రాత్రి 4.7 తీవ్రతతో మరోసారి ప్రకంపనలు వచ్చాయి. దానికి ముందు, తర్వాత కూడా స్వల్పస్థాయిలో ప్రకంపనలు కొనసాగాయి. దీనితో తొలి భూకంపంతో దెబ్బతిన్న ఇళ్లు, నిర్మాణాలు కూలిపోవచ్చునే ఆందోళన వ్యక్తమవుతోంది. ఇల్లు, ఇంటితోపాటు సర్వస్వమూ కోల్పోయిన వేలాది మంది.. రాజధాని కరాకస్, తీరప్రాంత

- మిగతా 2వ పేజీలో



## తెలంగాణకు

# మరో కేంద్రమంత్రి పదవి!

### మోదీ క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణలో అవకాశం!

న్యూఢిల్లీ, జూన్ 27: కేంద్ర మంత్రివర్గంలో తెలంగాణకు మరింత ప్రాధాన్యం దక్కే సూచనలు కనిపిస్తున్నాయి. తెలంగాణ బీజేపీ నుంచి ప్రస్తుతం ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులకు తోడు త్వరలో జరగనున్న మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో మరొకరికి అవకాశం కల్పించనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఏపీ నుంచి కూడా తెలుగుదేశం పార్టీకి చెందిన మరో ఎంపీకి మంత్రివర్గంలో స్థానం దక్కవచ్చని అంటున్నారు. వీరితోపాటు

## రేవంత్ తెలంగాణను

# ముంచే ముంపు మేస్త్రీ

(మొదటి పేజీ తరువాయి)

మీద ఆధారపడిన కల్వకుర్తి, పాలమూరు– రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ముగ్గురు సీఎంల సమక్షంలో జరిగిన చీకటి ఒప్పందం ఏంటో సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు వివరించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఆశలు సమాధి!

(మొదటి పేజీ తరువాయి)

పట్టణం లా గువైరాలలో ఆరుబయట మైదానాల్లో, పార్కులు, చెట్ల కింద, కార్లలో, హైవేల పక్కన గడుపుతున్నారు.

### ఆహారం, నీటి కోసం తంటాలు

భూకంపం ప్రభావానికి లోనైన లక్షలాది మంది ఆహారం, నీటి కోసం తంటాలు పడుతున్నారు. తీవ్రంగా ప్రభావితమైన లా గువైరా, కరాక్‌సలోని పలు ప్రాంతాల్లో విద్యుత్, నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయాయి. సహాయక కేంద్రాల వద్ద జనం బారులు తీరుతున్నారు. కరాకస్ శివార్లలోని కటియా లా మార్ ప్రాంతంలో బ్రెడ్, నీళ్లు పంపిణీ చేస్తున్న ట్రక్కును వందలాది మంది జనం చుట్టుముట్టి.. బ్రెడ్, నీళ్లు తీసుకెళ్లిపోయారు.

### అఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్‌లో భూకంపాలు.. ఢిల్లీలోనూ ప్రకంపనలు

శనివారం అఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్‌లనూ భూకంపాలు వణికించాయి. ఉదయం 8.30 గంటల సమయంలో పాకిస్థాన్‌లోని బర్ఖాన్ ప్రావిన్స్‌లో రిక్టర్ స్కేల్‌పై 5.5 తీవ్రతతో ప్రకంపనలు వచ్చాయి. ఇక రాత్రి 7.10 గంటల సమయంలో అఫ్ఘనిస్థాన్‌లోని హిందూకుష్ పర్వత ప్రాంతంలో 6.2 తీవ్రతతో భూకంపం వచ్చింది. అటు తజకిస్థాన్, ఉజ్బెకిస్థాన్, కిర్గిజిస్థాన్, తుర్క్‌మెనిస్థాన్‌తోపాటు ఇటు పాకిస్థాన్‌లో, ఢిల్లీ సహా ఉత్తరభారత దేశమంతటా ఆ ప్రకంపనల తీవ్రత కనిపించింది. ముఖ్యంగా పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రాంతం, ఇస్లామాబాద్, లాహోర్ నగరాల్లో జనం భయాందోళనతో బయటికి పరుగెత్తారు.

# మరో కేంద్రమంత్రి పదవి!

మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే కుమారుడు శ్రీకాంత్ శిందే, నితీశ్‌కుమార్, తృణమూల్ నుంచి తిరుగుబాటు చేసిన సుఖేందు శేఖర్‌రాయ్‌ను మంత్రివర్గంలోకి తీసుకుంటారనే చర్చ జరుగుతోంది. ఇక గతంలో కేంద్ర మంత్రిగా పనిచేసిన హిమాచల్ ప్రదేశ్ ఎంపీ అనురాగ్ ఠాకూర్‌ను మళ్లీ అవకాశం కల్పిస్తారని, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ నిర్వహిస్తున్న సమాచార, ప్రసారశాఖను ఆయనకు అప్పగిస్తారని అంటున్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను విద్యాశాఖకు మారుస్తారని, ఆమె స్థానంలో ఆర్థికవేత్తను నియమించే యోచనలో ప్రధాని మోదీ ఉన్నారని తెలుస్తోంది. రిజర్వ్ బ్యాంకు మాజీ గవర్నర్ శక్తికాంత దాస్ పేరును నిర్మల స్థానంలో పరిశీలిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇక ధర్మేంద్ర ప్రధాన్, హర?పసింగ్, మనోహర్ ఖట్టర్‌లతోపాటు పలువురు మంత్రులను తప్పించి కొత్తవారికి అవకాశాలు కల్పిస్తారని ప్రచారం జరుగుతోంది. బీజేపీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతో?షను ఆ బాధ్యతల నుంచి తప్పించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆయన స్థానంలో ఆర్‌ఎ?సఎస్ మరో ప్రచారక్‌ను పంపించనున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఇటీవల బీజేపీకి, సంఘ్‌కు జరిగిన సమావేశాలు కూడా బీఎల్ సంతోష్ లేకుండానే జరిగాయి. తెలంగాణలో బండి సంజయ్, తమిళనాడులో అన్నామలై వంటి నేతలను ప్రోత్సహించిన సంతోష్ ఎందరో నాయకులను తయారు చేశారు. తెలంగాణలో కేసీఆర్ హయాంలో ఎమ్మెల్యేలతో బేరసారాల కేసుకు సంబం?ధించి బీఎల్ సంతోష్ పేరు వివాదాస్పదమైన విషయం తెలిసిందే. 2019 నుంచి బీజేపీ సంస్థాగత ప్రధాన కార్యదర్శిగా సంతోష్ ఉన్నారు.

# భారత్ బంధం బలోపేతం

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యానవనంలోని భారీ తాబేళ్లను సందర్శించారు. ఇందులో 194 ఏళ్ల జొనాథన్ అనే తాబేలుకు ఆహారాన్ని అందజేశారు. ఇది ప్రపంచంలోనే అత్యంత వృద్ధ జీవిగా రికార్డుల్లోకెక్కింది. అనంతరం ప్రధాని బొటానికల్ గార్డెన్‌లో మొక్కలను నాటారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన పలు చిత్రాలను ఎక్స్‌లో పంచుకొని సందేశాన్నిచ్చారు. అధ్యక్షుడు పాట్రిక్ స్వాగతానికి కృతజ్ఞతలు తెలిపారు. హిందూ మహాసముద్రంలో భారత్‌కు అతి ముఖ్యమైన సముద్ర భాగస్వామి సీషెల్స్ అన్నారు. ఈ పర్యటనలో ఇరుదేశాల ప్రజల ప్రయోజనాల కోసం మరింత సహకారం పెంపొందించుకుంటామని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ కోస్ట్ గార్డ్ బేస్ వద్ద 'మేడ్ ఇన్ ఇండియా' ద్వారా రూపొందించిన ఆరు అంబులెన్సులు, 10 యూటిలిటీ వాహనాలు, ఐదు లేజర్ రేడియల్ బోట్లను సీషెల్స్‌కు అందజేశారు. దీంతో సముద్ర నిఘా సామర్థ్యాలను మరింత బలోపేతం చేయొచ్చని భావిస్తున్నారు. ఈ పరిణామాన్ని ప్రధాని మోదీ ముఖ్యమైన మైలురాయిగా అభివర్ణించారు. ప్రధాని మోదీ సీషెల్స్‌లో పర్యటించడం ఇది రెండోసారి.

# మరోసారి మిస్సైళ్ల మోత..

## ఇరాన్‌లోని కీలక స్థావరాలపై బాంబుల వర్షం

ఫ్లోరిడా: ఇరాన్‌పై అమెరికా మళ్లీ దాడులు చేసింది. ఆదివారం తెల్లవారుజామున మిస్సైళ్లతో విరుచుకుపడింది. ఎం/వి ఎవర్ లవ్లీ వాణిజ్య సరుకు రవాణా నౌకపై ఇరాన్ దాడికి ప్రతిగా శుక్రవారం అర్ధరాత్రి దాటాక అమెరికా దాడులు చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత, కాల్పుల విరమణ ఒప్పందాన్ని గౌరవించే అవకాశాన్ని ఇరాన్‌కు అమెరికా ఇచ్చింది. అయితే, ఇరాన్ దాన్ని లెక్క చేయకుండా డ్రోన్‌ను ప్రయోగించి ఎం/టి కికు నౌకను ఢీకొట్టింది. పనామా జెండాతో ప్రయాణిస్తున్న ఆ ట్యాంకర్, 2 మిలియన్లకు పైగా బ్యారెళ్ల ముడి చమురుతో హోర్మూజ్ జలసంధి సమీపంలో ప్రయాణిస్తున్న సమయంలో ఈ దాడి జరిగింది. ఈ విషయాన్ని అమెరికా సెంట్రల్ కమాండ్ (సెంట్కామ్) ఓ ప్రకటనలో తెలిపింది.

### ఏయే ప్రాంతాల్లో దాడులు?

వాణిజ్య నౌకలపై ఇరాన్ కొనసాగిస్తున్న దూకుడుకు నేరుగా ప్రతిగా సెంట్కామ్ దళాలు దాడులు చేపట్టాయి. అమెరికా సైనిక విమానాలు ఇరాన్ సైనిక నిఘా వ్యవస్థలు, సమాచార ప్రసార వ్యవస్థలు, వైమానిక రక్షణ కేంద్రాలు, డ్రోన్ నిల్వ కేంద్రాలు, మైన్‌లేయర్ కెపాబిలిటీస్ లక్ష్యంగా దాడులు చేశాయి. కాగా, హోర్మూజ్ జలసంధి గుండా వాణిజ్య నౌకల రాకపోకలు కొనసాగుతున్నాయని, అమెరికా దళాలు అప్రమత్తంగా ఉన్నాయని సెంట్కామ్ తెలిపింది.

### మా సహనం నశించింది: ఇరాన్

ఖాతమ్ అల్–అన్బియా సెంట్రల్ హెడ్‌క్వార్టర్స్ ప్రతినిధి ఇబ్రాహీం అల్‌ఫిఖర్ ఎక్స్‌లో వరుస పోస్టులు చేశారు. "మీరు మా సార్వభౌమాధికారంపై దాడి చేశారు. ఇక పరిస్థితుల్ని మార్చే కార్యాచరణకు సిద్ధంగా ఉండండి. మీరు తప్పుగా అంచనా వేశారు. మా సహనం నశించింది. కాళరాత్రిని చూడడానికి సిద్ధంగా ఉండండి. మీరు అన్ని హద్దులు దాటారు. మా నిర్ణయం మాటలకే పరిమితం కాదు.. కొన్ని గంటల్లో మా శక్తిని చూపిస్తాయి" అని ఆయన పేర్కొన్నారు. ఆయన ఇరాన్ సైన్యంలోని అత్యున్నత ఉమ్మడి యుద్ధ కమాండ్‌కు చెందిన అధికార ప్రతినిధి. మరోవైపు, బహ్రెయిన్ శనివారం ఇరాన్ తమ భూభాగంపై పలు డ్రోన్లు ప్రయోగించిందని ఆరోపించింది. ఈ దాడి తమ సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘించిందని, శాంతిని కాపాడే ప్రయత్నాలకు ముప్పు తెచ్చిందని తెలిపింది.

# ఇక దూకుడే



(మొదటి పేజీ తరువాయి)

మార్పులు చేసే ఆలోచనలో ఉంది. ఇప్పటికే ప్రభుత్వం పలు దీర్ఘకాలిక ప్రాజెక్టులను ప్రారంభించింది. మూసీ నదీ పరివాహక ప్రాంత అభివృద్ధి ప్రాజెక్టును గాడిలో పెట్టే దిశగా చర్యలు చేపడుతోంది. దీనికి అవసరమైన కేంద్ర రక్షణ శాఖ భూములపై అనుమతులు సాధించింది. ప్రాజెక్టు కోసం అప్పు సాధించడమే మిగిలి ఉంది. కేంద్రం నుంచి ఎలాంటి నిధులు వచ్చే సూచనలు కనిపించకపోవడంతో ప్రభుత్వమే సొంతంగా ప్రాజెక్టు చేపట్టేలా కసరత్తు చేస్తోంది. దీనికి భారీ రుణం తీసుకునే దశగా చర్యలు చేపట్టింది. ఇలాంటి ప్రాజెక్టు సాకారమైతే... జీహెచ్‌ఎంసీ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అనుకూల ఫలితాలు వస్తాయని ప్రభుత్వం ఆశిస్తోంది. అందుకే మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుపై ఎన్ని అవాంతరాలు వచ్చినా, ప్రతిపక్షాల నుంచి విమర్శలు ఎదురైనా ముందుకే వెళ్లాలని నిర్ణయించింది. అలాగే, ఒక్కో నియోజకవర్గంలో రూ.200 కోట్లతో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లను ప్రభు త్వం నిర్మిస్తోంది. ఇది కూడా రేవంత్ సర్కారు డ్రీమ్ ప్రాజెక్ట్. ఒకే స్కూలు ఆవరణలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులంతా ఉండేలా ప్రాజెక్టును తీర్చిదిద్దడం వల్ల అన్ని వర్గాల మనసులను చూరగొనవచ్చన్నది ప్రభుత్వ ఆలోచన. అందుకే ఈ ప్రాజెక్టును ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని అమలు చేస్తోంది. ఈ రెండేళ్లలో కొన్ని స్కూళ్లనైనా గాడిలో పెట్టాలని, ఆ ఆవరణల్లోకి విద్యార్థులను తరలించాలని యోచిస్తోంది. దీనికోసం సమర్థులైన అధికారులకు బాధ్యతలు అప్పగించనుంది. ఇక ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మరో పథకం 'ఫ్యూచర్ సిటీ'. ఇప్పటికే 13,610ఎకరాలతో మాస్టర్ ప్లాన్‌ను సర్కారు విడుదల చేసింది. ఇందులో సెక్టార్ల వారీగా భూమిని కేటాయించాలని నిర్ణయించింది. లైఫ్ సైన్సెస్ హబ్ కు 4వేల ఎకరాలు, డేటా సిటీకి 1500 ఎకరాలు, రెసిడెన్షియల్ కాలనీలకు 2,477 ఎకరాలు కేటాయించనున్నట్లు ప్రకటించింది. గ్రీన్ ఫార్మా క్లస్టర్, ఏఐ సిటీ, యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీ వంటి వాటికి ప్రాధాన్యమిస్తోంది. రానున్న ఎన్నికల నాటికి ఈ ప్రాజెక్టు ఫలితాలను ప్రజలకు చూపాలన్న దృఢ నిశ్చయంతో ఉంది. ముఖ్యంగా సీఎం రేవంత్‌రెడ్డి దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టారు.

ఈ ప్రాజెక్టు విషయంలో తీసుకుంటు న్న చర్యలు, ప్రగతి నివేదికలపై ఎప్పటికప్పుడు అధికారులతో చర్చిస్తూ పలు సూచనలు చేస్తున్నారు. ఇది రాజకీయంగా ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చి పెడుతుందని భావిస్తున్నారు. ఇందులో భారీగా పె ట్టుబడులను సాధిస్తే.. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి దోహదపడుతుందని ఆశిస్తున్నారు. ప్రముఖ కంపెనీలు రావడంవల్ల యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నది ప్రభుత్వ యోచన.

### కొలిక్కివచ్చిన మెట్రోరైలు ప్రాజెక్టు..

మెట్రో రైలు ప్రాజెక్టు కూడా దాదాపు కొలిక్కి వచ్చినట్లేనని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రాజెక్టు కోసం జపాన్ సంస్థల నుంచి అందిన రూ.13,615 కోట్ల రుణం ప్రస్తుతం ఇండియన్ రైల్వే ఫైనా న్స్ కార్పొరేషన్ (ఐఆర్‌ఎఫ్‌సీ) వద్ద ఇరుక్కుపోయింది. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీకి వెళ్లినప్పుడు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కలిసి రావడాన్ని ప్రభుత్వం సానుకూలంగా మలుచుకోనుంది. ఐఆర్‌ఎఫ్‌సీ వద్ద ఉన్న రుణాన్ని సాధించుకునే దిశగా చర్యలు చేపట్టింది. ఈ రుణం అందితే.. మెట్రో రైలు రెండో దశ పనులను చేపట్టనుంది. ఇవి కాకుండా ప్రభుత్వం తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ప్రారంభిస్తోంది. ఇటీవలే రంగారెడ్డి జిల్లాలోని ఆరుట్లలో అన్ని ఆధునిక హంగులతో తీర్చిదిద్దిన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సీఎం ప్రారంభించారు. ప్రతి నియోజకవర్గంలో ఒక టి చొప్పున ఇలాంటి స్కూళ్లను ఏర్పాటు చేయాలన్న ది ప్రభుత్వ నిర్ణయం. ఇక ప్యారడైజ్ నుంచి మేడ్చ ల్, ప్యారడైజ్ నుంచి శామీర్‌పేట వరకు రెండు ఎలివేటెడ్ కారిడార్లను సర్కారు చేపడుతోంది. ఈ కారిడార్లకు అవసరమైన రక్షణ శాఖ భూముల విషయంలో ఇటీవలే కేంద్ర రక్షణ శాఖ అనుమతులిచ్చింది. మరోవైపు తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత ప్రాజెక్టును చేపట్టడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటోంది. ముంపు ప్రాంతాల విషయమై చర్చించడానికి అపాయింట్‌మెంట్ ఇవ్వాలంటూ మహారాష్ట్ర ముఖ్యమంత్రికి రాష్ట్ర సీఎం రేవంత్ లేఖ కూడా రా శారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఈ విషయంలో చొరవ తీసుకోవాలని విన్నవించారు. పాలమూరు ప్రాజెక్టునూ గాడిలో పెట్టే చర్యలు చేపడుతున్నారు.

### కొత్త సీఎస్‌కు దిశా నిర్దేశం..

పథకాల చివరి ఫలితాలను సాధించాలన్న కృతనిశ్చయంతో ఉన్న ప్రభుత్వం.. వాటి అమలు బాధ్యతలను సమర్థ అధికారులకు అప్పగిస్తోంది. అందులో భాగంగానే కేంద్ర సర్వీసుల్లో ఉన్న సంజయ్ జాజు ను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఏరికోరి తెచ్చుకుంది. ఏదైనా పథకాన్ని ప్రారంభిస్తే.. దాని చివరి ఫలితం వచ్చేవరకు గట్టిగా అమలు చేసి తీరుతారని సంజయ్ జాజుకు పేరుంది. ఈ నెల 30 నుంచి చార్జి తీసుకున్న తర్వాత ప్రభుత్వం ఆయనను పూర్తి స్థాయిలో రంగంలోకి దించనుంది. ఇప్పటికే ప్రభుత్వ ఉద్దేశం, లక్ష్యాలను ఆయనకు సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినట్లు సమాచారం. ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే ఎలాంటి చర్యలు తీసుకోవాలో దిశా నిర్దేశం చేశారని తెలిసింది. పెట్టుబడులను ఆకర్షిం చే చర్యల్లో భాగంగా సంజయ్‌జాజు పాత్రను కూడా మరింత కీలకం చేశారు. ఇందుకోసం ఆయన కు సీఎస్ బాధ్యతలతో పాటు రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖల ప్రత్యేక ప్రధానకార్యదర్శి బాధ్యతలు కూడా అప్పగించారు. సీఎం కార్యాలయంలోని ఇండస్ట్రీ, ఇన్వెస్ట్‌మెంట్ సెల్ సీఈవో, స్మార్ట్ ప్రోయాక్టివ్ ఎఫిషియెంట్ అండ్ ఎఫెక్టివ్ డెలివరీ(స్పీడ్) సీఈవో పోస్టులను కూడా ఆయనకే అప్పగించారు. మరోవైపు గనులు, భూగర్భ వనరుల శాఖ ముఖ్యకార్యదర్శిగా ఉన్న ఎన్.శ్రీధర్‌ను సీఎంవోలోకి తీసుకున్నారు. గతంలో సింగరేణి సీఎండీగా బాధ్యతలు నిర్వహించిన అనుభవం శ్రీధర్‌కు ఉండడంతో సీఎంవోలో ఆయన కీలక భూమిక పోషిస్తారని భా విస్తున్నారు. సీఎంవోలో ఉన్న అజిత్‌రెడ్డిని బదిలీ చేసి, ఇన్వెస్ట్ తెలంగాణ విభాగం సీఈవోగా బాధ్యతలు అప్పగించారు. ఆయన కూడా పెట్టుబడులను ఆకర్షించడానికి కృషి చేస్తారని ప్రభుత్వం భావిస్తోంది. జూలై మొదటి పక్షంలో మరికొంత మంది విభాగాధిపతుల బదిలీలను చేపట్టే యోచనలో ఉంది. సమర్థులైన అధికారులకు కీలక బాధ్యతలు అప్పగించనుంది.



# తనను ఫూల్ చేశారని అనుకుంటున్న ట్రంప్"

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎప్పుడు ఏంచేస్తారో పూర్తిగా ఎవరూ ఊహించలేరని మాజీ దౌత్యవేత్త తల్మీజ్ అహ్మద్ చెప్పారు. భారత్‌లో అత్యంత అనుభవజ్ఞులైన దౌత్యవేత్తల్లో తల్మీజ్ అహ్మద్ ఒకరు. పశ్చిమ ఆసియా, గల్ఫ్, ప్రపంచ వ్యూహాత్మక వ్యవహారాల్లో దశాబ్దాల అనుభవం ఉంది. తాజాగా, ఆయన ఓ ఇంటర్వ్యూలో ఇరాన్ యుద్ధం గురించి ఆసక్తికర విషయాలు తెలిపారు.

ఇరాన్‌పై తక్కువ సమయంలో విజయం సాధిస్తామని చెప్పి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తప్పుదోవ పట్టించారని అన్నారు. చివరకు యుద్ధం ఊహించిన దానికంటే ఎక్కువ కాలం సాగిందని ఆయన చెప్పారు. అమెరికా–ఇజ్రాయెల్ సంబంధాలు దెబ్బతిన్నాయని అన్నారు.

### ట్రంప్ ఇలా భావిస్తున్నారు

ట్రంప్ ఇప్పుడు ఇలా అనుకుంటున్నారని తాను భావిస్తున్నట్లు తల్మీజ్ అహ్మద్ చెప్పారు. "నెతన్యాహు తనను అందరి ముందు వెర్రివాడిని చేశానని ట్రంప్ అనుకుంటున్నారు. ఎల్ డొరాడో (అపార సంపద, అసాధ్యమైన గొప్ప విజయానికి ప్రతీకగా వాడే పదం) చూపిస్తానని హామీ ఇచ్చాడని, చివరికి తనకు ఏమీ ఇవ్వలేదని ట్రంప్ అనుకుంటుండొచ్చు. తన దేశంలోనే అవమానం ఎదుర్కొంటున్నానన్న భావన ట్రంప్‌లో ఉంది. అమెరికా ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. తాను అగస్టస్ సీజర్‌లా ఉండాల్సిందని ట్రంప్ భావిస్తుండొచ్చు" అని అనుకుంటున్నారని తల్మీజ్ అహ్మద్ చెప్పారు. ట్రంప్ ఆశలు నెరవేరకుండా అడ్డొస్తే ఎవరిపై అయినా ఇలాంటి కోపమే బయటపడుతుందని తల్మీజ్ అహ్మద్ అన్నారు. "ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్‌పై ఆయన చూపిన ఆగ్రహం గుర్తుందా? యుద్ధం ముగియడానికి ట్రంపే కారణమని చెప్పలేదని, తనకు గుర్తింపు ఇవ్వలేదని ఆయన మనపై నింద వేస్తున్నారు. మనం తనతో కలవకపోవడం వల్లే తనకు నోబెల్ బహుమతి రాలేదని ఆయన నమ్ముతున్నారు" అని తల్మీజ్ అహ్మద్ తెలిపారు. "డొనాల్డ్ ట్రంప్ పూర్తిగా ఎవరి ఊహకూ అందని విధంగా వ్యవహరించే వ్యక్తి. ఆయన ఎవరైనా ఇచ్చే సలహాలు తీసుకుంటారా లేదా అన్నది కూడా స్పష్టంగా తెలియదు. ఇప్పటి వరకూ ఆయన వైఖరి ఏమిటంటే... ఆయన బెంజమిన్ నెతన్యాహు ప్రభావానికి సులభంగా లోనయ్యారు. నెతన్యాహు అత్యంత ప్రమాదకరమైన వ్యక్తి. అధ్యక్షుడి బలహీనతలను ఆయన చాకచక్యంగా ఉపయో గించు కున్నారు. మొదటి పదవీకాలం లోనూ ఆయన ఇదే చేశారు. అధ్యక్షుడి మనస్తత్వం ఆయనకు పూర్తిగా తెలుసు. ఎప్పుడు ఏ మాట చెప్పాలో ఆయనకు బాగా తెలుసు. తన గొప్పతనంపై అతిగా నమ్మకం పెట్టుకుని, అసాధారణ విజయాలే సాధిస్తానని భావించే మానసిక ధోరణి ట్రంప్‌ది. ఇరాన్‌లో మీకు కొత్త పాలనను తీసుకొస్తాను. గత 40 ఏళ్లలో వరుసగా వచ్చిన అమెరికా అధ్యక్షులు సాధించలేనిది మీరు సాధిస్తారు అని అమెరికా అధ్యక్షుడికి నెతన్యాహు చెప్పారు. నెతన్యాహూ ఇజ్రాయెల్ నిఘా సంస్థ సేకరించిన అత్యంత సవివర పత్రాలను డొనాల్డ్ ట్రంప్ ముందు ఉంచారు.

# ఫార్మా సిటీ మారదు



(మొదటి పేజీ తరువాయి)

ఇంత ఇస్తా. అంటే చట్టం ఒప్పుకోదు.. బీఆర్ఎస్ ఊరుకోదని హెచ్చరించారు. సీఎం రేవంత్ తీసుకొచ్చే వాళ్లంతా చట్టాన్ని చూడకుండా ఇష్టానుసారంగా పోతే నష్టపో తారని తెలిపారు. ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ పేరిట విలువైన భూములపై పడి ముఖ్యమంత్రి అన్నాదమ్ములు దోచుకుంటున్న రని ఆరోపించారు. ఈ ప్రాంతంపై ప్రేమ తో ఇక్కడి బిడ్డలకు కొలువులు రావాలనే కేసీఆర్ ఫార్మా సిటీ తీసుకొచ్చారని, ప్రపంచస్థాయిలో కాలుష్యం లేకుండా, అంతర్జాతీయ ప్రమాణాలతో జీరో లిక్విడ్ డిస్‌ఛార్జ్‌తో నిర్మించాలని సంకల్పించారని గుర్తు చేశారు. 5 లక్షల మందికి ఉద్యో గాలు వచ్చే విధంగా హైదరాబాద్ ఫార్మాసిటీకి ఏడేళ్లు కష్టపడి ప్రణాళికలు రచిం చారని, రైతులను మెప్పించి ఒప్పించి 14 వేల ఎకరాలను మహేశ్వరం, ఇబ్రహీంపట్నంలో సేకరించామని పేర్కొన్నారు. కరో నా వంటి ఉపద్రవాలు వచ్చినప్పుడు హైదరాబాదే ప్రపంచానికి ఏకైక దిక్కు కావాలని అనుకున్నామని తెలిపారు. గతంలో రేవంత్‌రెడ్డి మేం అధికారంలోకి రాగానే ఫార్మా సిటీ రద్దు చేస్తామన్నారని, నాడు కాంగ్రెస్ నేతలు ప్రజల్ని రెచ్చగొట్టారని గుర్తు చేశారు. ఫార్మా సిటీ రద్దుచేసి, ఆ భూములు తిరిగి రైతులకు ఇస్తామని, ఇప్పుడు ఆ భూములు వెనక్కి ఇచ్చేది లేదు అని ఇప్పుడు మాట మార్చారని విమరించారు. రెండున్నరేళ్లలో ఇంచు భూమైనా వెనక్కి ఇచ్చారా.. అని ప్రశ్నించారు. ఎట్లా భూములు గుంజుకోవాలె అనేదే రేవంత్ సర్కారు ఏకైక పని అని ఎద్దేవా చేశారు. 16 వేల ఎకరాలు కాదు.. మొత్తం 30 వేల ఎకరాలతో ఫ్యూచర్ సిటీ అని పొంకనాలు కొడుతున్నరని విమర్శించారు. రాష్ట్రంలో రేవంత్ ఫ్యూచర్‌కే దిక్కులేదు.. రాహుల్ గాంధీకి కోపం వస్తే ఆయన పదవికి దిక్కులేదని ఎద్దేవా చేశారు. ప్రజలకు కోపం వస్తే కాంగ్రెస్‌ను ఎప్పుడు బంగాళాఖాతంలో ఎత్తేస్తరో తెల్వదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌కు కనీసం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సంచులిచ్చే ముఖం లేదని, సంచులన్నీ ఢిల్లీకి పోతున్నాయని ఆరోపించారు. కేసీఆర్ 72 వేల కోట్లు రైతుల ఖాతాలో వేస్తే.. రేవంత్ రెడ్డి 30 నెలల్లో 72 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెగ్యులర్ సీఎం కాదు.. రెన్యూవల్ సీఎం అని, ఢిల్లీకి తెలంగాణ నుంచి వేలకోట్లు పోతున్నాయి.. కానీ పైసా తిరిగి రావడం లేదన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తా అని కొత్త డైలాగులు కొడుతున్నారని, ముఖ్యమంత్రికి నిజాయితీ ఉంటే ముందు కనీసం లక్షాధికారులను చేయాలన్నారు. రాష్ట్రంలో 18 ఏళ్లు నిండిన ఆడబిడ్డలు.. కోటి 67 లక్షల మంది ఉన్నారని, వారందరికీ నెలకు రూ.2500 చొప్పున ఐదేళ్లకు ఇవ్వాల్సిన లక్షా 50 వేలు వేస్తే.. శాశ్వతంగా రాజకీయ సన్యాసం చేస్తా.. అని సవాల్ చేశారు. మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ కే సంగ్మా ఇటీవల హైదరాబాద్‌కు వచ్చి.. కేసీఆర్ నిర్మించిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను చూసి ఆశ్చర్యపోయారని, నాకు స్వయంగా ఫోన్ చేసి, కేసీఆర్ దార్శనికత అద్భుతమని కొనియాడారని తెలిపారు. ఇంత అద్భుతమైన వ్యవస్థ దేశంలో ఎక్కడా లేదని గుండెలనిండా అభినందించారని, పోరాటయోధుడే పాలకుడైతే పరిపాలన ఎలా ఉంటుందో ఇదో ఉదాహరణ అన్నారు.

### బీఆర్ఎస్ గెలిచేది పక్కా..

అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడొచ్చినా కాంగ్రెస్ బంగాళాఖాతంలో కలిసేది పక్కా.. బ్రహ్మాండంగా బీఆర్ఎస్ గెలిచేది పక్కా.. రాష్ట్రంలో గులాబీ జెండా ఎగిరేది పక్కా అని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ నలుదిశలా కాంగ్రెస్ పోవాలె.. కేసీఆర్ రావాలె అనే నినాదం మార్మోగుతుందన్నారు. సీఎంగా రేవంత్ ఉన్నా.. ప్రజలు కేసీఆర్‌నే తలుచుకుంటున్నరని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో మహేశ్వరం ముద్దుబిడ్డ సిరిపురం యాదయ్య ఓయూ వద్ద రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేశారని, ఎంతోమంది అమరవీరుల త్యాగాల స్ఫూర్తితోనే.. పదేళ్ల పాలన సాగిందన్నారు. ప్రజాసంక్షేమం.. ప్రగతిపథం.. రెండు జోడెడ్లలా ముందుకు సాగాయని, బీఆర్ఎస్ ఓడిపోవడం వల్ల ఎవరు నష్టపోయారో ఆలోచించాలని ప్రజలకు సూచించారు. నాడు ఉద్యమ నాయకుడికి ప్రజలు పాలనా పగ్గాలు అప్పగిస్తే.. తెలంగాణను నంబర్ వన్ స్థానంలో నిలబెట్టారని కొనియాడారు. రాష్ట్రం రాకెట్ వేగంతో దూసుకుపోయే సమయంలో పొరపాటునో, గ్రహపాటునో ఇప్పుడు ఒక తెలంగాణ ద్రోహి ముఖ్యమంత్రి అయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పిచ్చోడి చేతిలో రాష్ట్రం ఉంటే నాలుగు కోట్ల ప్రజలకు నష్టమన్నారు. ఇవాళ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నది.. ఓ హిట్లర్‌రెడ్డి అని, తనకు హిట్లరే ఆదర్శం అని రేవంతే స్వయంగా ఒప్పుకున్నారని తెలిపారు. ఎవరైనా శ్రీరామచంద్రుడు, బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని ఆదర్శంగా తీసుకుంటారని, నరకాసరుడు, రావణాసురుడిని మించిన హిట్లర్.. రేవంత్‌రెడ్డికి ఆదర్శమని మండిపడ్డారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మూడో పంటకు రైతుబంధు ఎందుకు ఇవ్వరు అని రేవంత్‌రెడ్డి అడిగారని, ఒక్కరికే పెన్షన్ ఇస్తున్నరు.. నేను కుటుంబంలో ఇద్దరికి ఇస్త అని మాయమాటలు చెప్పారని, రైతుబంధు ఎకరానికి రూ.15 వేలు చేస్తా అని డైలాగులు కొట్టారని ఎద్దేవా చేశారు. 420 అబద్దాలతో ఆగంచేసి గద్దెనెక్కి రైతుబంధు దేవుడెరుగు, కనీసం యూరియాకు రాష్ట్రంలో దిక్కులేదన్నారు. సమైక్యరాష్ట్రంలో కాంగ్రెస్ పాలన నాటి దారిద్రాలన్నీ మరి దాపురించాయన్నారు. షాపులో కాదు.. యూరియాను యాపులో పెట్టం అన్నారని, ఇప్పుడు యాప్ లో యూరియా కాదు కదా.. చివరికి రంగారెడ్డి జిల్లా పేరు లేదు.. మల్కాజ్ గిరి పేరు లేదని తెలిపారు. రంగారెడ్డి, మల్కాజిగిరి రైతులకు యూరియా అవసరం లేదా.. ప్రభుత్వానికి ఎంత తెలివి ఉన్నదో దీంతో అర్థమైపోతుందని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి.. రజినీకాంత్‌ను మించిన డైలాగులు కొట్టారని, భట్టి విక్రమార్క.. కమల్ హసన్ ను మించి యాక్టింగ్ చేశారని విమర్శించారు. వందరోజులు గ్యారెంటీ కార్డు జాగ్రత్తగా పెట్టుకోమన్నారని, రెండున్నరేళ్లయినా నాలుక గీసి పరేయడానికి కూడా ఈ గ్యారెంటీ కార్డు పనికి రావడంలేదన్నారు.

### వికాసం పోయి, విధ్వంసం వచ్చింది..

రాష్ట్రంలో వికాసం పోయి.. విషాదం, విధ్వంసం వచ్చిందన్నారు. హైడ్రా పేరిట దుర్మార్గం చేస్తున్నారని చెప్పారు. కేసీఆర్ కిట్ పోయి కరెంట్ కట్ వచ్చిందన్నారు. రైతుబంధు పోయి రాహుల్‌బంధు మొదలైందన్నారు. బీఆర్ఎస్ ప్రారంభించిన పథకాలను పాతర వేసి కుంభకోణాల జాతర మొదలైందని చెప్పారు. శనివారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సర్‌తో పాటు డిజిటల్ సభ్యత్వ నమోదుపై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. కేసీఆర్ కొత్తగా వికారాబాద్, మేడ్చల్ జిల్లాలను ఏర్పాటు చేశారని, కలెక్టర్ కార్యాలయాలు, జిల్లాకో మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. రెండున్నరేళ్లలో నాలుగు లక్షల కోట్ల అప్పుచేసిన రేవంత్ ..ఒక్క ఇటుక పేర్చిన పాపాన పోలేదని మండిపడ్డారు. కార్యకర్తలే కథానాయకులై కదంతొక్కితే ప్రతి బూత్ లో బీఆర్ఎస్ పార్టీకే మెజారిటీ వస్తుందన్నారు. సర్ కార్యక్రమాన్ని సీరియస్ గా తీసుకోవాలని, అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. డిజిటల్ రూపంలో పార్టీ సభ్యత్వ నమోదును పెద్దఎత్తున విజయవంతం చేయాలని, ప్రతి కార్యకర్తకు పార్టీ తరపున ప్రత్యేక గుర్తింపు కార్డును ఇస్తామన్నారు. ఈ గుర్తింపు కార్డుతో కార్యకర్తలు ఎక్కడికెళ్లినా గౌరవం లభిస్తుందని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల యుద్దానికి... ఇప్పటి నుంచే పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.



## భజగోవిందం ప్రవచన సమాపనోత్సవం ఘనంగా నిర్వహణ

### డాక్టరేట్ సాధించిన అమృత హరీశ్‌కు సన్మానం

**కోరుట్ల జూన్ 27 ప్రజాతీర్పు**

గీతా సత్సంగ్ కోరుట్ల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 86వ జ్ఞాన యజ్ఞము, శ్రీ శ్రీ శ్రీ జగద్గురు ఆదిశంకరాచార్యుల విరచిత "భజగోవిందం" ప్రవచన సమాపనోత్సవం శనివారం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, జవహర్ రోడ్, కోరుట్లలో భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా గీతా సత్సంగ్ వ్యవస్థాపకులు శ్రీ చీలమంతుల ఛత్రపతి భజగోవిందం గ్రంథంపై చేసిన ప్రవచనం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. భక్తి, జ్ఞానం, వైరాగ్యం అంశాలను సమన్వయం చేస్తూ జీవిత సత్యాలను సులభంగా వివరించిన ఆయన ఉపన్యాసం భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపింది.కార్యక్రమంలో భాగంగా గీతా సత్సంగ్ కార్యదర్శి వనతడపుల పవన్ కోడలు శ్రీమతి అమృత హరీశ్ ఇటీవల గువాహటిలోని జాతీయ ఔషధ విద్య మరియు పరిశోధన సంస్థ లో పీహెచ్‌డీ పరిశోధన పూర్తి చేసి డాక్టరేట్ పట్టా సాధించడంతో పాటు పలు అవార్డులు అందుకున్న సందర్భంగా ఆమెను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గీతా సత్సంగ్ అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్, సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్, వనతడపుల పవన్, ఎక్కల్దేవి శ్రీనివాస్, ద్యావనపల్లి సత్యనారాయణ, మేడి లక్ష్మీకాంత్ గుప్తా, గుండేటి బ్రుగు మహర్షి, జిల్ల శ్రీనివాస్, మంచాల జనార్ధన్, అందె జనార్ధన్, యాంసాని ప్రసాద్, జిల్లా రాజశేఖర్, చెట్పల్లి శంకర్, వెంకటరెడ్డి గంగాధర్, ఎల్మీ బుచ్చన్న, శంకర్, బిల్ల రాజగంగారామ్ తదితరులు పాల్గొన్నారు.కొన్ని వారాలుగా కొనసాగిన ఈ జ్ఞానయజ్ఞంలో పాల్గొన్న భక్తులు భజగోవిందం బోధనల ద్వారా భక్తి, వైరాగ్య భావాలను మరింతగా అలవరచుకున్నారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం అనంతరం సుమారు 100 మంది భక్తులకు అల్పాహార ప్రసాదం పంపిణీ చేశారు.ఇట్టికార్యక్రమాన్ని విజయవంతం చేసిన సేవకులు, దాతలు, భక్తులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. "భజ గోవిందం... గోవిందం భజ మూఢమతే" అనే దివ్య సందేశం ప్రతి ఒక్కరి జీవితంలో మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షించారు.

## 21వ సారి రక్తదానం.. సేవాభావం చాటుకున్న బీజేవైఎం నేత

**కోరుట్ల జూన్ 27 ప్రజాతీర్పు**



మెట్పల్లి పట్టణంలోని సురక్ష హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న లక్ష్మి అనే మహిళకు అత్యవసరంగా ఎబి పాజిటివ్ రక్తం అవసరమవడంతో ఆమె కుటుంబ సభ్యులు రక్తదాత కోసం ప్రయత్నించారు. ఈ విషయాన్ని రక్తదాతల అనుసంధానకర్త ఉదయ్ కుమార్‌కు తెలియజేయగా, ఆయన కోరుట్లకు చెందిన సామాజిక సేవకుడు, శాశ్వత రక్తదాత, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాడిగే మహేష్‌కు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే స్పందించిన మహేష్, మెట్పల్లిలోని రాద్య బ్లడ్ సెంటర్‌కు చేరుకుని రక్తదానం చేసి మహిళకు అవసరమైన రక్తాన్ని అందించారు. దీంతో రోగి కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.రక్తదానం చేయడమే కాకుండా, సమాజంలో రక్తదానంపై ఉన్న అపోహలను తొలగించేందుకు మహేష్ నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతను రక్తదానం వైపు ప్రోత్సహిస్తున్నారు.ఇప్పటివరకు అనేకసార్లు రక్తదానం చేసిన ఆయన, ఈసారి 21వ సారి రక్తదానం చేసి మరోసారి ప్రాణదాతగా నిలిచారు.ఈ సందర్భంగా సాడిగే మహేష్‌ను బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, సురక్ష హాస్పిటల్ వైద్యుడు డా. రమేష్ రెడ్డి, బీజేపీ మరియు బీజేవైఎం నాయకులు, వ్యాపారవేత్తలు, రక్తదాతల అనుసంధానకర్త ఉదయ్ కుమార్, రోగి బంధువులు, స్నేహితులు అభినందించి ప్రశంసించారు. రక్తదానం మహాదానం అని, ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# రాజన్న ఆలయ విస్తరణ పనులు వేగం

- రాజన్న ఆలయం, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్.

**(పాష సయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ) జూన్ -27**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనులు వేగంగా పూర్తి అవుతున్నాయని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ లో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనులు, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులను శనివారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,దేవాదాయ శాఖ ,పర్యావరణ, అటవీ శాస్త్ర మరియు సాంకేతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ , జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి పరిశీలించారు. పనుల పురోగతి పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనుల వద్ద ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనులు వేగంగా పూర్తి అవుతున్నాయని వివరించారు. ఇప్పటి వరకు 35 శాతం పూర్తి అయ్యాయని తెలిపా రు.శృంగేరి పీఠాధిపతి సూచనలు, ఆగమ శాస్త్రం ప్రకారం భక్తుల మనోభావాలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు. ఆలయ విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు.. ఆలయ విస్తరణ అభివృద్ధిలో భాగంగా ఒక్కో పనికి ఒక్కో గడువు పెట్టుకొని ముందుకు పోతున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి, మంత్రుల సహకారంతో,శృంగేరి పీఠం వారి సూచనలకు అనుగుణంగా ముందుకు పోతున్నామన్నారు... ప్రస్తుతం అనిమిటి మండపంలో భాగంగా అద్దాల మండపం,బ్రహ్మణ సత్రం, నిత్య అన్నదాన సత్రం,ఇతర పనులు వేగంగా జరుగుతున్నాయని, మరో 1000 సంవత్సరాల పాటు ఉండేలా రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నమని, త్వరలోనే పనులు పూర్తి చేసి భక్తులకు మెరుగైన దర్శనం కల్పిస్తామన్నారు.. వేములవాడ పట్టణంతో పాటు రాజన్న ఆలయాన్ని సమపాళ్లలో అభివృద్ధి చేస్తామని తెలిపారు..47 కోట్లతో రోడ్డు విస్తరణ, ఆరు కోట్లతో బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు..రాజన్న హాలిడే అభివృద్ధితో పాటు 20 కోట్లతో బద్ధీ పోచమ్మ దేవాలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.. నాంపల్లి గుట్ట ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని అందులో భాగంగా ఇప్పటికే నాంపల్లి 10 లక్షలతో ఎయిర్ ఫోర్స్ విమానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో నాంపల్లి గుట్టను పర్యాటక రంగంలో తీర్చి దిద్దుతామని తెలిపారు.. ఆధ్యాత్మిక వాతావరణంలో సకల సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతో రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని ,భక్తుల మనోభావాలు, ఆగమ శాస్త్ర అనుగుణంగా రాజన్న ఆలయ నిర్మాణం చేపడుతున్నామన్నారు.

అంతర ఆలయం అలాగే ఉంటుందని,రాజన్న ఆలయం చెరువు కట్టపై ఉండటం వలన ఆలయాన్ని అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించి అభివృద్ధి చేస్తున్నామని, శిలలతో నిర్మాణం ఉంటుందని తెలిపారు. సెక్రటరీ శైలజ రామయ్యర్ మాట్లాడుతూ.. రాజన్న ఆలయ పనులు పరిశీలించడం జరిగిందన్నారు..వచ్చే ఏడాది ఆలయ విస్తరణ పనులు పూర్తి చేసి భక్తులకు స్వామి వారి దర్శనం కలిగేలా ఏర్పాటు చేస్తున్నాం అన్నారు..రాష్ట్ర ప్రభుత్వం, విప్ సూచనలు అబివృద్ధి చేస్తున్నామన్నారు. ఇంకా అభివృద్ధి పనులకు అంచనాలు రూపొందించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం భక్తులకు భీమేశ్వర ఆలయంలో ఆర్జిత సేవలు దర్శనాలు కల్పిస్తున్నామన్నారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, ఆలయ ఈఓ రమాదేవి, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, డీఎస్పీ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్లకు ఫైర్ స్టేషన్ మంజూరుపై ప్రభుత్వానికి ఎమ్మెల్యే సంజయ్ విజ్ఞప్తి

**కోరుట్ల జూన్ 27 (ప్రజాతీర్పు)**



కోరుట్ల పట్టణ ప్రజల భద్రత దృష్ట్యా కోరుట్లలో అత్యవసరంగా ప్రత్యేక ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోరుట్ల పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో అగ్ని ప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితులు సంభవించినప్పుడు వెంటనే స్పందించే ఫైర్ స్టేషన్ అవసరం ఎంతో ఉందన్నారు. ప్రస్తుతం అగ్నిమాపక కేంద్రం దూర ప్రాంతంలో ఉండటంతో ఘటన స్థలాలకు చేరుకోవడంలో ఆలస్యం జరిగే అవకాశాలు ఉన్నాయని, దీనివల్ల ప్రాణనష్టం, ఆస్తి నష్టం పెరిగే ప్రమాదం ఉందని వివరించారు.పట్టణ ప్రజల భద్రత, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కోరుట్లలో ప్రత్యేక ఫైర్ స్టేషన్‌ను త్వరితగతిన మంజూరు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ని ఎమ్మెల్యే కోరారు. ఈ విషయాన్ని సానుకూలంగా పరిశీలిస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు.కోరుట్ల ప్రజల దీర్ఘకాలిక అవసరమైన ఫైర్ స్టేషన్ ఏర్పాటు కోసం ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



## శని త్రయోదశి సందర్భంగా శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) జూన్ 27 :**

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో శని త్రయోదశి సందర్భంగా విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు శ్రీ ఆది శ్రీనివాస్ గారు ఆలయానికి విచ్చేసి శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే శ్రీ ఆది శ్రీనివాస్ గారికి ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య పూర్ణకుంభంతో, స్వస్తివాచనంతో ఘన స్వాగతం పలికారు. శని త్రయోదశి సందర్భంగా ఆలయంలోని నవగ్రహ మండపంలో శనీశ్వర స్వామివారికి నువ్వుల నూనెతో తైలాభిషేకం నిర్వహించారు. అనంతరం నల్ల వస్త్రం సమర్పించి, నవధాన్యాలతో ప్రత్యేక పూజలు చేసి శని దోష నివారణ కోసం ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. అనంతరం ఆలయ మండపంలో అర్చకులు, వేద పండితులు ఎమ్మెల్యే శ్రీ ఆది శ్రీనివాస్ గారికి స్వామివారి తీర్థప్రసాదం, శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాన్ని అందించి, వేదాశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) శ్రీమతి రమాదేవి గారు, సహాయ కార్యనిర్వహణాధికారులు (ఏఈఓలు) జి. శ్రావణ్ కుమార్, జి. అశోక్ కుమార్, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, నూగూరి నరేందర్, ఆలయ ఉద్యోగులు, అర్చకులు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గుగని కార్మికుల వేతన ఒప్పందాల వెనుక 52 ఏళ్ళు

### జులై 1 నుంచి అమలు లోకి రానున్న 12వ వేజ్ బోర్డు

దేశం లోని బొగ్గు గని కార్మికుల శ్రమకు తగిన జీత బత్యాల కోసం సంవత్స రాల తరబడి జరిపిన ఆందోళన లు,పోరాటాల ఫలితంగా గత 5 దశబ్దలుగా గని కార్మికుల వేతనాల పెరుగు దల సౌకర్యాల కల్పనలలో,కార్మికుల జీవన ప్రమాణాల లో కొన్ని మార్పులు సంబవిస్తూ వచ్చాయి.11వ వేజ్ బోర్డు కాలం జూన్ 30తో ముగుస్తున్నది. జూలై 1నుంచి గని కార్మికులకు 12వ వేజ్ బోర్డు అమలు లోకి రావాల్సి ఉన్నది.కార్మికులు వేజ్ బోర్డు ల కోసం ఒప్పంధాల కొరకు వాటి అమలు కొరకు మహాత్తర ఉద్యమాలు జరిపి వేతనాల పెరుగు దల లో ఫలితాలను సాధిస్తూ వస్తున్నారు. అయితే ప్రతీ వేజ్ బోర్డు కోసం బొగ్గు గని కార్మికులు, కార్మిక సంఘాల నుంచి ప్రభుత్వాల వైఖరిపై నిరసన లు పెల్లు బూకుతూనే ఉన్నాయి. బొగ్గు గని కార్మికులకు వేజ్ బోర్డు ద్వారా వేతన ఒప్పంధాలు అమలు లోకి వచ్చి 52 ఏళ్ళు గాడిచాయి. అనేక పోరాటాల తర్వాత 1974లో తొలి వేజ్ బోర్డ్ పై అగ్రిమెంట్ కుదిరింది. అంతకు ముందు కార్మికుల కు కనీస వేతనాలు లేక తీవ్ర మైన పని భారం, వెట్టి చాకిరీ తో సరైన సౌకర్యాలు లేని పరిస్థితి ట్రేడ్ యూనియన్ ల జాతీయ స్థాయి లో చేసిన కృషి తో నేషనల్ కోల్ వేజెస్ అగ్రిమెంట్ (ఎన్. సి. డబ్ల్యూ. ఏ )ద్వారా బొగ్గు కార్మికుల వేతన ఒప్పంధాలు చేసుకోవడం మొదలయ్యాయి. అందుకు 5జాతీయ కార్మిక సంఘాల తో సి ఐ ఎల్ యాజమాన్యం తో కలిపి ఏర్పడిన జాయింట్ బైపార్టీస్ కమిటీ ఆఫ్ కోల్ ఇండియా (జె బి సి సి ఐ )కమిటీ వేజ్ బోర్డు పై చర్చలు, ఒప్పందాలు జరుగుతూ వచ్చాయి. అలా దేశం లో ని బొగ్గు గని కార్మికుల మొదటి వేజ్ బోర్డు ఒప్పంధం 11డిసెంబర్ 1974 లో జరుగగా జనవరి 1,2975 నుంచి అమలులోకి వచ్చింది. తొలుత వేజిబోర్డు అగ్రిమెంట్ కాలపరిమితి ని 4ఏళ్ల పాటు నిర్ణయించారు.1 వేజ్ బోర్డు నుంచి 3వేజ్ బోర్డు వరకు 4 ఏళ్ల కాల పరిమితి ఉండగా 4వేజ్ బోర్డు ను నాలుగున్నర ఏళ్ళు గా పెంచగా 5వ వేజ్ బోర్డు నుంచి ఒప్పంద కాల పరిమితి ని 5ఏళ్లకు పెంచి అమలు చేస్తున్నారు. మొదటి వేజబోర్డ్ అగ్రిమెంట్ 20రోజుల ముందుగానే జరిగి అమలులోకి వచ్చింది. ఆ తర్వాత అన్ని వేతన ఒప్పంధాలు ఏళ్ల తరబడి జాప్య మవుతూ వచ్చాయి.

2వ వేజ్ బోర్డు 6నెలల ఆలస్యంగా 11,ఆగస్టు 1979లో కుదిరిశీది. 3వ వేజ్ బోర్డు నుంచి సంవత్స రాల పాటు ఆలస్యం గా అగ్రిమెంట్ లకు నోచుకున్నాయి దీనితో సరైన కాలం లో జీతాలు పెరుగక కార్మికులు ఆర్థింగా ఇబ్బందులకు గురై అప్పుల పాలవుతు, వేజ్ బోర్డు ల కోసం ఎదురు చూస్తూ ఆందోళన లకు,నిరసన లు, టోకెన్ సమ్మె లకు దిగాల్సి వచ్చేది. వెజ్బోర్డ్ చర్చల కై కేంద్ర కార్మిక సంఘాల నేతలు కలకత్తా, ఢిల్లీ నాగపూర్ లు తిరుగుతూ సి ఐ ఎల్ యాజమాన్యం తో పదుల సార్లు సమావేశాలు చర్చలు జరిపిన కొలిక్కి రాక కార్మికులు తీవ్ర అసంతృప్తి కి లోనయ్యే వారు, కార్మిక వర్గం ఆందోళన లు జరపాల్సిన పరిస్థి తి ఏర్పడేది. వేజ్ బోర్డు ఒప్పందాలు జాప్యం కావడం తో యాజమాన్యాలు అలవెన్స్ లను అగ్రిమెంట్ లు జరిగిన తేదీల నుంచే అమలు చేయడం తో కార్మికుల కు వేతనాలలో, అరియర్స్ చెల్లింపులో నష్టం జరుగుతున్నది. దేశం లోని 8రాష్ట్రాల తో పాటు తెలుగు రాష్ట్రం లో ఉన్న సింగరేణి కాల రీస్ ను కలుపు కొని 5వ వేజ్ బోర్డు వరకు మొత్తం 8లక్షల మంది బొగ్గగని కార్మికులు ఉండే వారు. ఆ సంఖ్య క్రమంగా తగ్గుతు 2006 లో 7వ వేజ్ బోర్డు పరిమితి ముగిసే నాటికి 4లక్షల మందికి చేరుకున్నారు. 2014లో ఎన్ డి ఏ ప్రభుత్వం కేంద్రం లో అధికారం చేపట్టే నాటికీ దేశం లో 3లక్షల 60వేల మంది బొగ్గగని కార్మికులు ఉండగా గత 12ఏళ్ల కాలం లో గణ నీయంగా తగ్గింది. ప్రస్తుతం 12 వ వేజ్ బోర్డు కాలం ప్రారంభం అయ్యేటప్పటికి కేవలం 2లక్షల 12వేల మంది కార్మికులు మాత్రమే మిగిలారు. బీజేపీ పాలన లో భారత దేశం లోని బొగ్గు పరిశ్రమ లు, కార్మిక వర్గం ఉనికి కోల్పోయి పూర్తిగా ప్రయివేట్ సెక్టార్ ల పరిధి లోకి వచ్చే ప్రమాదం ఏర్పడింది. దేశం లోని కొత్త బొగ్గు ప్రాజెక్టు లన్ని వేలం వేస్తూ ప్రైవేట్ గుత్తే ధార్ల కు కేటాయిస్తున్నది. బొగ్గు పాజెక్ట్ లను ప్రైవేట్ సంస్థలకు ఓపెన్ టెండర్ల లో అమ్మకానికి పెట్టడం వల్ల దేశం లోని ప్రభుత్వ రంగశీ గా 53 ఏళ్ళు గా విలసిల్లిన కోలిండియా ఉనికి కోల్పోయి కార్మికుల సంఖ్య తగ్గి, కార్మికుల కు కల్పించ బడ్డ హక్కులను తొలగించ బడుతున్నాయి. ఈ నేపథ్యం లో 12వ వేజ్ బోర్డు పై ప్రభుత్వం సి ఐ ఎల్ యాజమాన్యాల వైఖరి ఎలా ఉంటుందోనన్న ఆందోళన వ్యక్త మవుతున్నది. ఇలా ఉంటే ప్రతీ వేజ్ బోర్డు ఒప్పంధం కై అమలు కై వేచి చూస్తూ, కార్మికులు ఆందోళన బాట పట్టడం ఆనవా యితీ గా వస్తూనే ఉన్నది. అలా ఎన్నో చారిత్రక సమ్మె పోరాటాలు సింగరేణి జరిగాయి. 3వ వేజ్ బోర్డు 11నెలల ఆలస్యంగా జరగగా 4వ వేజ్ బోర్డు 33నెలల ఆలస్యం కావడం జరిగింది. 5వ వేజ్ బోర్డు మాత్రం దాని కాల పరిమితి ముగిసే సమయం లో 54నెలల ఆలస్యం గా అగ్రిమెంట్ జరిగింది. 6వ వేజ్ బోర్డు 53నెలల జాప్యం తర్వాత ఒప్పంధం కుదిరింది. అయితే వేజ్ బోర్డు ఒప్పంధాలు జాప్యం జరిగిన ప్రతీ సారి ఇతర రాష్ట్రాల లో నిరసనలు మాత్రమే జరుగగా సింగరేణి లో సుదీర్ఘ సమ్మె పోరాటలను కార్మికులు చేపట్టి ఉదృతంగా నడిపి వేతన ఒప్పంధాల పై ఒత్తిడి తెచ్చి అగ్రిమెంట్ లు చేయించిన ఘనత సింగరేణి కార్మికులదే. 4వ వేజ్ బోర్డు 1989 ఏప్రిల్, మే మసాలాలో సుమారు 44రోజుల సుదీర్ఘ సమ్మె సింగరేణి లో జరిగింది. సికాస (సింగరేణి కార్మిక సమాఖ్య )ఆధ్వర్యం లో జరిగిన ఈ సమ్మె పోరాటం దేశ వ్యాప్తంగా బొగ్గు గని కార్మికుల వేతన ఒప్పందం పై ప్రభావం చూపింది. అలాగే 5వ వేజ్ బోర్డు కోసం సికాస, ఐ ఎఫ్ టీ యు, ఏ ఐ ఎఫ్ టీ యు సాజక్ విప్లవ కార్మిక సంఘాలు ఐ కా స గా ఏర్పడి 1995లో 3ధఫాలుగా సమ్మె పోరాటాలు జరిపారు. తోలుత సికాస 72 గంటల సమ్మె కు పిలుపిచ్చి సక్సెస్ చేసింది.23రోజుల పాటు ఒక సారి 38రోజుల పాటు మరోసారి సింగరేణిలో 5వ వేజ్ బోర్డు కోసం నిరవధిక సమ్మె లు జరిగాయి. 6వ వేజ్ బోర్డు కోసం నిరసన లు చేసారు. గత 50ఏళ్ళు గా బొగ్గు గని కార్మికుల వేతన ఒప్పంధాల కొరకు, జాప్యం అవుతున్న ప్రతీ సారి సింగరేణి లో పోరాటాలు జరుగుతూ అటు ఉత్పత్తి కి విఘా తం కలిగి సంస్థ కు నష్టం ఇటు కార్మికుల జీతాలు నష్ట పోతూ వస్తున్నారు. కార్మిక సంఘాలు పెట్టిన డిమాండ్ల పై యాజమాన్యం, ప్రభుత్వం దిగి రాక పోవడం తో ఆలస్యం అవుతూ పరిశ్రమ లో అశాంతి, ఆందోళన లకు దారితీస్తున్నాయి. 9వ వేజ్ బోర్డు లో కనీస పెరుగు దల 24శాతం ఉంటే 11వ వేజ్ బోర్డు లో 19 శాతం మాత్రమే మినిమమ్ బెన్ఫిట్ చూపించారు. గని కార్మికుల లో మెరుగైన వేతనాల పెంపు కు యాజమాన్యాలు మొదటి నుంచి అడ్డు తగులుతునే ఉన్నాయి. అలవేన్స్ ల పెంపుకు కోతవిదిస్తున్నాయి. ఇంటి అద్దె, లీవుల పెంపు పై ఎల్టీసీ, ఎల్ ఎల్టీసీపెంపు ,ఇంక్రిమెంట్ రేట్, వంటి చాలా అలవెన్స్ లకు కోత పెడుతూ, పెరుగుదల నామ మాత్రంగానే ఉంటున్నదని ఉద్యోగుల్లో ఆవేదన వ్యక్త మవుతున్నది 1998 మార్చి తర్వాత నుంచి అమల్లోకి వచ్చిన పెన్షన్ స్కీమ్ లో ఇప్పటికి ఎలాంటి పెరుగుదల లేక కార్మికులు ఆవేదన చెందు తున్నారు. పెన్షన్ లో 40శాతం పెంచాలని చాలా కాలం నుంచి సంఘాలు కోరుతున్న పట్టించు కోక పో వడం, సి ఏం పి ఎఫ్ ట్రస్ట్ బోర్డు పెన్షన్ లోపెన్షన్ పై ఎలాంటి మార్పు చేయక పోవడం పట్ల నిరసలు వ్యక్త మవుతున్నాయి. 115 సార్లు ట్రస్ట్ బోర్డు సమావేశాలు జరిగిన కనీస పెరుగుదల లేదు పెన్షన్ పై పురోగతిని కోరుతున్నారు . 11 వేజ్ బోర్డు లో గ్రాట్యూటీ పై 20లక్షల వరకు సీలింగ్ విధించగా 30, 40ఏళ్ళ సర్వీస్ కలిగిన కార్మికులకు సైతం 20 లక్షల సీలింగ్ వల్ల నష్టం జరుగుతున్నది. సీలింగ్ విధించ కుంటే 40లక్షల కు పైగానే లభిస్తుందనే ఆవేదన కార్మికుల్లో ఉంది. అలాగే పెన్షన్ చెల్లింపు కై చివరి 10నెలల కాలశీ లోమూలవేతనం పరి శీలిస్తారు అలా కాకుండ కొత్త గా 60 నెలల కాలంను ఉద్యోగుల పెన్షన్ కోసం పరిశీలించాలనే ప్రతీపాధన కార్మికుల పెన్షన్ లో కోతలు విధించాలనే ప్రయత్నాలు జరుగు తున్నాయి.సింగరేణి లో ఇది వ్యతిరేకస్తున్నారు. ఈ సారి అలవెన్స్ ల శాతం పెంచాలని అండర్ గ్రౌండ్ అలవెన్స్ పెంచాలని, కాంట్రాక్టు కార్మికులకు మొదటి క్యాటగిరి జీతం ఇవ్వాలని, పెన్షన్ చెల్లింపు బేసిక్ వి డి ఏ కలిపి కలిపి 40శాతం పెంచి చెల్లించాలని కోరుతూ గ్రాట్యూటీ పై సీలింగ్ తొలగించాలని డిమాండ్ చేస్తూ 12వ వేజ్ బోర్డు లో మినిమమ్ బెనిఫిట్ 40శాతం గా ఉండాలని సంఘాలు కోరుతున్నాయి. తక్షణమే జె బి సి సి ఐ పూర్తి స్థాయి కమిటీ వేసి 12 వ వేతన ఒప్పందాన్ని చేసుకునిఅమలు జరపాలని గని కార్మిక వర్గం కోరు కుంటున్నది.



వ్యాస కర్త : ఏబూసి ఆగయ్య
సెల్, 9849157969

### 12వ జెబిసిసిఐ కమిటీ ఏర్పాటు పై సందే హాలు

కేంద్ర ప్రభుత్వం భారత దేశ కార్మిక వర్గ హక్కులను, సౌకర్యలను కుదించి తొలగించేందుకు చేస్తున్న ప్రయత్నమే 29 ప్రధాన కార్మిక చట్టాలను తగ్గించి 4లేబర్ కోడ్ లు గా అమలు లోకి తేవడం. వేతన ఒప్పంధాలు, అగ్రిమెంట్లు కూడ కార్మిక సంఘాల తో కాకుండా, ప్రభుత్వం యాజమాన్యలే నిర్ణయించే విధంగా మార్పులు చేస్తున్నది. ఇలాంటి స్థితి లో 12వ జెబిసిసిఐ కమిటీ ని నియమించడం లో కొత్త పరిమితులను ముందుకు తెచ్చే అవకాశాలు లేక పోలేదు.కనీసం 50 శాతం కార్మికుల మద్దతు కలిగిన సంఘాల కే ఆహ్వానం ఉంటుందనే ప్రచారం జరుగుతున్నది. 20 శాతం కు పై గా సభ్యత్వం కల్గిన సంఘాల నాయకుల కే నెగోశే షియన్ కల్పిశీ చాలానే ఆలోచన చేస్తున్నారనేది కొత్త గా వినిపిస్తున్నది. ఇలాంటి మార్పులు జరిగితే జాతీయ కార్మిక సంఘాలన్నీ ఉమ్మడి గా వ్యతిరేకంచే అవకాశాలున్నాయి. ఇప్పటికే 12వ వేజ్ బోర్డు కోసం బి ఎం ఎస్ మినహా ఏఐటీయూసీ, ఐ ఎన్ టీ యు సి, హెచ్ ఎం ఎస్, సి ఐ టీ యూ లు బొగ్గు పరిశ్రమ లలో ఉన్న వాటి అనుబంధ సంఘాల తో 12వ వేజ్ బోర్డు పరి ష్కారం కోసం, వేజ్ బోర్డు కమిటీ ఏర్పాటు కోసం ఉమ్మడి కార్యాచరణ చేపట్టెందుకు సిద్ధమవుతు తున్నాయి.

# వేములవాడలో రాజకీయ వార్... కౌంటర్‌కు ఎన్కౌంటర్!

- ధాన్యం కుంభకోణం చుట్టూ కాంగ్రెస్--బీఆర్ఎస్ ఆరోపణల అస్త్రాలు.
- ప్రెస్‌మీట్లతో హోరాహోరీ పోరు..

రోజుకో ఆరోపణ, గంటకో ప్రత్యారోపణ.

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) జూన్ 25:**



వేములవాడ రాజకీయాలు ప్రస్తుతం హాట్ హాట్‌గా మారాయి. గత వారం రోజులుగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరుకుంది. ఒక పార్టీ మీడియా సమావేశం నిర్వహించి ప్రత్యర్థిపై ఆరోపణలు గుప్పిస్తే, కొద్ది గంటల్లోనే మరో పార్టీ కూడా ప్రెస్‌మీట్ పెట్టి అదే స్థాయిలో ఎదురుదాడి చేస్తోంది. దీంతో వేములవాడలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో వెలుగుచూసిన ధాన్యం కుంభకోణాన్ని కేంద్రంగా చేసుకుని రెండు ప్రధాన పార్టీలు పరస్పరం విమర్శల బాణాలు సంధిస్తున్నాయి. ధాన్యం అక్రమాల వెనుక కాంగ్రెస్ నాయకుల పాత్ర ఉందంటూ బీఆర్ఎస్ నాయకులు ఫోటోలు, వివరాలతో మీడియా ముందుకు వచ్చారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు అత్యంత సన్నిహితుడిగా పేర్కొంటున్న కాంగ్రెస్ నాయకుడు స్వామి అలియాస్ గడ్డం నర్సారెడ్డి పేరును ప్రస్తావిస్తూ ఆరోపణలు చేశారు. నకిలీ ట్రక్ షీట్లతో ధాన్యం విక్రయాలు జరిగాయని, పూర్తి స్థాయి విచారణ జరిపితే మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని పేర్కొన్నారు. అయితే బీఆర్ఎస్ ఆరోపణలకు కాంగ్రెస్ నేతలు ఏమాత్రం ఆలస్యం చేయకుండా కౌంటర్ ఇచ్చారు. రూ.91 లక్షల ధాన్యం కుంభకోణంలో బీఆర్ఎస్ నాయకుల అనుచరుల పాత్ర ఉందని ఆరోపించారు. జిల్లాలో జరిగిన ధాన్యం అక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, చల్మెడ అనుచరుడి అల్లుడు హస్తం ఉందని తెలిపారు. ఈ కుంభకోణంలో చల్మెడ ప్రధాన అనుచరుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మాడిశెట్టి ఆనందం అల్లుడు మధుకర్ పాత్ర ఉందని పేర్కొన్నారు. అలాగే ఈ కుంభకోణంలో చల్మెడ పాత్ర కూడా ఉందా? అనే అనుమానం వ్యక్తం అవుతోందని, బీఆర్ఎస్ నాయకులు ఈ వ్యవహారంపై సమాధానం చెప్పాలని కాంగ్రెస్ నాయకులు ప్రెస్‌మీట్ ద్వారా డిమాండ్ చేశారు. ఇలా ఒకరు ఆరోపణలు చేస్తే, మరొకరు అంతకుమించిన ప్రత్యారోపణలతో ఎదురుదాడి చేస్తున్నారు. ధాన్యం కుంభకోణం అంశం రాజకీయ రంగు పులుముకోవడంతో వేములవాడలో కాంగ్రెస్--బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం రోజురోజుకూ ముదురుతోంది. ప్రెస్‌మీట్లు, ప్రకటనలు, సవాళ్లు, ప్రతి సవాళ్లతో రెండు పార్టీల మధ్య సాగుతున్న ఈ రాజకీయ పోరు ప్రస్తుతం పట్టణంలో ప్రధాన చర్చనీయాంశంగా మారింది. "కౌంటర్‌కు కౌంటర్ కాదు... ఎన్కౌంటర్ అన్నట్టుగా" రెండు పార్టీల నేతలు ఒకరిపై ఒకరు విరుచుకుపడుతుండటంతో ఈ రాజకీయ సమరం ఇంకెన్ని మలుపులు తిరుగుతుందో అన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది.



## విద్యుత్ సక్రమంగా అందిస్తూ..మరమ్మత్తులు తొందరగా పూర్తి చేయాలి

### ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్...

**( గుండేటిరాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 27.**

జగిత్యాల జిల్లా కేంద్రంన శనివారం విద్యుత్ ప్రగతి భవన్లో విద్యుత్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ... జగిత్యాల నియోజకవర్గంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పైన ఉన్న విద్యుత్ లైన్ ను ఇందిరమ్మ ఇళు నిర్మాణాలకు ఇబ్బంది కాకుండా షిఫ్ట్ చేయాలని కోరారు. గ్రామాల్లో ఉదయం తాగు నీటి సరఫరా విషయం లో త్రీఫేస్ కరెంట్ లేక ఇబ్బంది కలుగుతుంది అని దృష్టికి వచ్చింది. జగిత్యాల నియోజకవర్గం పరిధిలో గ్రామాల్లో తాగునీటికి సరఫరాకు,ఖరీఫ్ లో పంట సాగుకు ఇబ్బంది కలగకుండా ఉదయం 3 గంటల వరకే త్రీఫేస్ కరెంటును ఇవ్వాలి అన్నారు. మెడికల్ కాలేజీ కి నలువైపులా రోడ్డు పనులకు ఇబ్బందిగా ఉన్న కరెంటు పోల్స్ లను త్వరిత గతిన షిఫ్టింగ్ చేయాలని ,రోడ్డు పనులకు అవరోధంగా ఉన్నాయి..గత ఏడాది నుండి రోడ్డు కాంట్రాక్టర్ పోల్స్ షిఫ్టింగ్ గురించి వేచి ఉన్నారు.విద్యుత్ అధికారుల నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా పరిగణిస్తున్న...త్వరిత గతిన షిఫ్టింగ్ చేయాలి. వర్షాకాలంలో ప్రజలకు విద్యుత్ సమస్య లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి . అర్హులకు 200 యూనిట్ల కరెంట్ అందించే విదంగా చూడాలని అన్నారు. రైతులకు ఇబ్బందిలేకుండా పంట పొలాల్లో,గ్రామాల్లో ప్రజలకు సమస్య లేకుండా వంగిపోయిన,ఇరిగిపోయిన పోల్స్ ను త్వరిత గతిన మార్చే విదంగా చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం లో ప్రజలకు విద్యుత్ సమస్యలు రాకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ సుదర్శనం,డి ఈ గంగారాం,ఏ డి ఈ లు జవహర్ నాయక్, సిందూర్ శర్మ, శ్రీనివాస్ లు,విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు" పల్స్ పోలియో" కార్యక్రమం

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) జూన్ 27:**



ఈనెల 28 న ( నేడు) ఆదివారం ఉమ్మడి వెల్గటూర్ (ఎండపల్లి, వెల్గటూర్) మండలాల్లోని అన్ని గ్రామాల్లో "పల్స్ పోలియో" కార్యక్రమం నిర్వహించబడుతుందని మండల వైద్యాధికారి డా. పి.లవ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో 0-5 సంవత్సరాల గల పిల్లలందరికీ ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో బూత్ కేంద్రాలలో ( గ్రామ పంచాయతీలు/అంగన్వాడి సెంటర్లు/ ప్రభుత్వ పాఠశాలలు ) పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని,ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని డా. లవ కుమార్ కోరారు.



## మార్కెట్ కమిటీ చైర్మన్ గా రత్నం సుకుమారి ప్రమాణ స్వీకారం

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 27**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గడ్డం వినోద్, సహకారంతో బెల్లంపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గా రత్నం సుకుమారి వైస్ చైర్మన్ గా సంగర్సు రవీందర్ రావు మరియు పాలక వర్గశీ డైరెక్టర్స్ అందరూ ప్రమాణస్వీకారం చేసిన బాధ్యతలు చేపట్టరు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, డీసీసీ అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, బెల్లంపల్లి మున్సిపాల్ చైర్మన్ దావ స్వాతి రమేష్, హాజరై కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కి టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ గా నాతరీ స్వామి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కార్కూరి రాంచందర్, పట్టణ అధ్యక్షులు ముఖ్య కాంగ్రెస్ నాయకులు తదితరు పాల్గొన్నారు.




## విద్యను వ్యాపారం చేయెుద్దు..

**(పగడాల రామారావు. ప్రజాతీర్పు గార్ల మండల ప్రతినిధి) జూన్ 27**

గార్ల. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు తల్లిదండ్రుల విజ్ఞప్తి చేయునది విద్యను వ్యాపారంగా చూడవద్దని పేద మధ్యతరగతి కుటుంబాల తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం ప్రైవేట్ పాఠశాలలపై నమ్మకం ఉంచి పాఠశాలలకు పంపిస్తున్నారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రైవేటు ప్రభుత్వ విద్యాసంస్థల పై ఉన్నది అధిక ఫీజులు వసూలు చేయడమే కాకుండా, విద్యార్థిని విద్యార్థుల "యూనిఫాం ,బూట్లు మా దగ్గరే తీసుకోవాలి, పుస్తకాలు మా వద్ద కొనాలి" అనే నియమ నిబంధనలు విధించడం సరైన పద్ధతి కాదు. ప్రభుత్వ నియమాలతో ప్రైవేటు విద్యాసంస్థలు కొనసాగాలి. తల్లిదండ్రులకు తమకు అనుకూలమైన చోట నాణ్యమైన వస్తువులు కొనుగోలు చేసే స్వేచ్ఛ ఉండాలి. పాఠశాలలు విద్యార్థులకు నాణ్యమైన విద్య, మంచి విలువలు, క్రమశిక్షణ అందించడంపై దృష్టి సారించాలి. విద్యను వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం మోపడం శోచనీయమైనది. పాఠశాలలు డబ్బు అర్జించే, సంపాదించే కేంద్రాలుగా కాకుండా, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఆలయాలుగా ఉండాలి. విద్యా వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని కాపాడే విధంగా అన్ని ప్రైవేట్ పాఠశాలలు వ్యవహరించాలని తల్లిదండ్రులు పేరెంట్స్ కోరుతున్నారు.

## అడకత్తెరలో పోకలా ధర్మపురి నియోజకవర్గ బిజెపి శ్రేణులు

- ఒకే జిల్లాలో రెండుగా వీడనున్న భారతీయ జనతా పార్టీ..?
- జిల్లా పార్టీ పదవులన్నీ అరవింద్ అనుయాయులకే
- నావికుడు లేని నావలా ధర్మపురి నియోజకవర్గ బిజెపి శ్రేణులు

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) జూన్ 27:**




జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలో బిజెపి పార్టీ శ్రేణుల పరిస్థితి అడకత్తెరలో పోకలా మారింది. జగిత్యాల జిల్లాలో బిజెపి పార్టీని బలోపేతం చేయడానికి అంతా తానై బిజెపి పార్టీని అభివృద్ధి పథంలో నడిపిస్తానన్న నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ వ్యాఖ్యలు క్షేత్ర స్థాయిలో నీటి మూటలుగానే మిగిలిపోతున్నాయి. జగిత్యాల జిల్లాలోని ధర్మపురి నియోజకవర్గం పెద్దపెల్లి పార్లమెంటు పరిధిలోకి వస్తుండడంతో పార్టీ సంస్థాగత నియామకాల్లో జగిత్యాల జిల్లా నుండి తమకు సరైన ప్రాధాన్యత లభించడం లేదని వెల్గటూర్, ఎండపల్లి మండలాల నుండి పార్టీ పాత కార్యకర్తలతో పాటు, నూతనంగా పార్టీలో చేరి పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న పార్టీ క్యాడరంతా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పార్టీలోనే సంస్థాగత పదవులన్నీ నిజామాబాద్ పార్లమెంటు పరిధిలోని జగిత్యాల, కోరుట్ల నియోజకవర్గాల వారికి మాత్రమే ఎంపీ అరవింద్ కట్టబెడుతున్నారని ధర్మపురి నియోజకవర్గ బిజెపి శ్రేణులు ఆరోపిస్తున్నారు. ధర్మపురి నియోజకవర్గ బిజెపికి దిక్కు, ధీము లేకుండా ఇంకెంతకాలం పార్టీకి పనిచేయాలని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై జగిత్యాల జిల్లా బిజెపి అధ్యక్షుడు యాదగిరి బాబును వివరణ కోరగా ధర్మపురి నియోజకవర్గానికి చెందిన అన్ని మండలాల శ్రేణులకు జిల్లా ప్రధాన కార్యదర్శి,జిల్లా ఉపాధ్యక్షుడు, జిల్లా కార్యదర్శిగా అవకాశాలు ఇప్పటికే కల్పించామని, పార్టీలో క్రియాశీలకంగా పనిచేసే నూతన ఎండపల్లి మండల కార్యకర్తలకు అవకాశం కల్పించాల్సి ఉందని, తప్పకుండా అర్హులకు అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. కాగా పార్టీ అగ్ర నాయకత్వం కూడా స్పందించి జగిత్యాల జిల్లా బిజెపి పార్టీ సంస్థాగత పదవుల్లో వారి వారి ప్రాధాన్యతను బట్టి నియామకాలు కల్పించాలని, ఈ విషయమై నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కూడా పునరాలోచించాలని ధర్మపురి నియోజకవర్గ బిజెపి పార్టీ శ్రేణులు కోరుతున్నారు.



## నిండు జీవితానికి రెండు చుక్కలు... నేడే పల్స్ పోలియో కార్యక్రమం

**కురవి జూన్ 27(ప్రజా తీర్పు విలేఖరి):**

పోలియో ను పూర్తిగా నిర్మూలించేందుకు దేశ వ్యాప్తంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలలో భాగంగా అప్పుడే పుట్టిన పిల్లల నుంచి ఐదు సంవత్సరాల వరకు ఉన్న పిల్లలకు నిండు జీవితానికి రెండు చుక్కలు అనే నినాదంతో ముందుకు సాగుతూ పల్స్ పోలియో కార్యక్రమాన్ని చేపడుతుంది.ప్రభుత్వ హాస్పిటల్, ఆరోగ్య ఉప కేంద్రం, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, బస్టాండ్ దగ్గర, వివిధ సెంటర్ లో 0-5 సంవత్సరాల పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని స్థానిక ఎంపీడీవో కె.వీరబాబు,కురవి పి హెచ్ సి వైద్యురాలు మౌనిక తెలిపారు.



## ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన మారగాని రేణుక కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్...

- ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి,అండగా ఉంటానన్న మాజీ మంత్రి హామీ..

**కురవి జూన్ 27: (ప్రజా తీర్పు)**

డోర్నకల్ నియోజకవర్గం కురవి మండలంలోని గుండ్రాతిమడుగు గ్రామానికి చెందిన మారగాని రేణుక ఇటీవల మృతి చెందగా మాజీ మంత్రివర్యులు సత్యవతి రాథోడ్ వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా రేణుక చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ రూ.5,000 (ఐదు వేల రూపాయలు) ఆర్థిక సహాయంతో పాటు ఒక క్వింటా బియ్యాన్ని అందజేశారు,కష్టకాలంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో బోడ శ్రీను నాయక్,అల్లూరి కిషోర్ వర్మ,రంజాన్,బస్వ శ్రీను, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజులపై ఎంఈఓకు ఫిర్యాదు.

**నర్సంపేట, జూన్ 27(ప్రజా తీర్పు న్యూస్ ):** నర్సంపేట మండలంలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేయడంతో పాటు, పాఠశాలల ద్వారానే అధిక ధరలకు పాఠ్యపుస్తకాలు, నోట్స్ విక్రయిస్తున్నాయని ఆరోపిస్తూ మండల విద్యాధికారి (ఎంఈఓ)కి ఫిర్యాదు అందింది. ఫిర్యాదులో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నాయని, పుస్తకాలు, నోట్స్‌ను బయట మార్కెట్‌లో కొనుగోలు చేసే అవకాశం ఇవ్వకుండా అధిక ధరలకు విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. దీంతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల వసూళ్లు, పాఠ్యపుస్తకాల విక్రయాలపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘించిన యాజమాన్యాలపై తగిన చర్యలు తీసుకోవాలని ఎంఈఓను కోరారు. విద్యార్థులు, తల్లిదండ్రుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని ఫిర్యాదుదారులు విజ్ఞప్తి చేశారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి ..గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించాలి ...

### సీజనల్ వ్యాధుల పట్ల గ్రామాలలో అవగాహన కల్పించాలి

**(పగడాల రామారావు ప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధి) జూన్ 27**



గార్ల.. మండల వ్యాప్తంగా వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులు వివిధ గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాలలో ప్రబలకుండా వైద్య ఆరోగ్యశాఖ ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు. మండల పరిధిలోని 20 గ్రామపంచాయతీల వివిధ గ్రామాలలో మండల వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని, ముందస్తు చర్యల్లో భాగంగా వైద్య శిబిరాలను నిర్వహించి సీజనల్ వ్యాధుల బారిన పడిన ప్రజలకు మందులను పంపిణీ చేయాలని జనాలు డిమాండ్ చేస్తున్నారు. దోమలు వృద్ధి చెందకుండా డ్రైనేజీ కాలువలను అంతరాయం లేకుండా మురికి నీరు సాఫీగా వెళ్లిపోయేందుకు ఆయా గ్రామ పంచాయతీల సిబ్బంది చర్యలు చేపట్టవలసిన అవసరం ఉన్నది. దోమలు వృద్ధి చెందకుండా పరిసరాల ప్రాంతాలలో బ్లీచింగ్ పౌడర్ ను చల్లాలని, సాయంత్రం వేళల్లో ఫాగింగ్ నిర్వహించాలని శివారు గ్రామ ప్రజలు కోరుతున్నారు. ప్రజలు సైతం తమ నివాస ఆవాస ప్రాంతాలలో, పరిసరాలలో శుచి శుభ్రత పాటించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధులు సీజనల్ లో వ్యాప్తి చెందకుండా మండల వైద్య ఆరోగ్యశాఖ చర్యలు చేపడతారని ప్రజలు ఆశిస్తున్నారు.



## ముత్తన్నపేట కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా: సోనవేని సత్యం

**( కొప్పరపు రాజిరెడ్డి ప్రజా తీర్పు ప్రతినిధి బెజ్జంకి) జూన్ 27**

మండలంలోని ముత్తన్నపేట గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా సోన వేని సత్యంను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమ ముఖ్య అతిథి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుర్రం అనురాధ బాల నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ మచ్చ కుమార్, నాయకుడు కర్రవుల సందీప్,మాజీ అధ్యక్షుడు సత్యం, గాజ శ్రీనివాస్, గాజస్వామి, జెల్ల ప్రభాకర్,రావుల నరసయ్య కాంగ్రెస్ పార్టీ నాయకుడు కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఘనంగా ఛాత్రోన్ కి గుంజ్

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 27.**

కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి బోగోజి ముఖేష్ కన్నా ఆధ్వర్యంలో శనివారం జగిత్యాలలో "చాత్రోన్ కీ గూంజ్" కార్యక్రమాన్ని విద్యార్థులతో నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య ,జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల.వాణి శ్రీనివాస్ మాట్లాడుతూ లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారు దేశంలో విద్యార్థులు,యువకులు,విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలు అత్యంత ఆందోళనకరంగా మారాయని బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల విద్యార్థులు యువత భవిష్యత్తు ప్రమాదం లో పడిందని పరీక్ష ప్రశ్నాపత్రాల లీకేజీలు ఉపాధి అవకాశాలు కొరత ద్వారా కేంద్ర ప్రభుత్వం విద్యార్థులను నిరుద్యోగ యువతను మోసం చేసిందని,ఈ పరిస్థితులకు నిరసనగా లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా విద్యార్థులు యువతతో ప్రత్యక్షంగా మమేకమై వారి సమస్యలు అభిప్రాయాలు తెలుసుకుంటూ "చాత్రోన్ కీ గూంజ్ "ఉద్యమాన్ని ప్రారంభించారని దేశంలోని ప్రధాన నగరాలు ఈ ఉద్యమంలో భాగంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు విద్యార్థులు నిరుద్యోగ యువత సమస్యలను జాతీయ చర్చ అంశంగా మార్చడమే ఈ ఉద్యమ ప్రధాన ఉద్దేశం అని రాహుల్ గాంధీ విద్యార్థుల యువకుల సమస్యలు సూచనలను తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నారని దేశ భవిష్యత్తు విద్యార్థుల కలల పైన ఆధారపడి ఉందని విద్యారంగంలో సమగ్ర సంస్కరణలు సాధించేందుకు కాంగ్రెస్ పార్టీతో కలిసి ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమం లో పీసీసీ సభ్యులు గిరి నాగ భూషణం, పిసిసి సెక్రెటరీ బండ శంకర్,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు దయాల శరత్, ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షులు చెట్టే భార్గవ్,కాంగ్రెస్ సేవాదళ్ పట్టణ అధ్యక్షులు ద్యావనపల్లి. రాజేందర్ పాల్గొన్నారు



## ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, జిల్లా విద్యాశాఖ అధికారి పి.చంద్రయ్య

**వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్ జూన్ 27**

అన్ని ప్రభుత్వ పాఠశాలలలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, జిల్లా విద్యాశాఖ అధికారి పి.చంద్రయ్య అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో అన్ని మండలాల విద్యాశాఖ అధికారులు, ఆదర్శ పాఠశాలల ప్రిన్సిపాళ్ళు, యు ఆర్ ఎస్ టి జి ఆర్ ఐ ఈ, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ప్రత్యేక అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పాఠశాల నుంచి అడ్మిషన్లను నమోదు చేయాలని, ఉపాధ్యాయులు, విద్యార్థుల ఎఫ్ ఆర్ ఎస్ హాజరు100 శాతం నమోదు ఉండాలని, ప్రభుత్వ పాఠశాలలలో వసతులు పెరిగినందున విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేసి పాఠశాలలో నమోదు సంఖ్యను పెంపొందించాలని తెలిపారు. పాఠశాలలలో నమోదైన ప్రతి విద్యార్థికి అపార్ జనరేట్ చేయాలని, ప్రతి విద్యార్థికి ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు అందించామని, త్వరలోనే 2 జతల యూనిఫామ్స్ అందించడం జరుగుతుందని తెలిపారు. మండల విద్యాధికారులు ప్రైవేటు పాఠశాలను తనిఖీ చేయాలని, జీరో ఎన్రోల్మెంట్ పాఠశాలలు 4 పున: ప్రారంభించామని, ప్రీ ప్రైమరీ పాఠశాలలకు త్వరలోనే ఇన్స్ట్రక్టర్లను నియమిస్తామని, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో 100 శాతం నమోదు ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. విద్యార్థులను యుడైస్ ప్లస్ లో నమోదు చేయాలని, ప్రభుత్వం విద్యారంగంలో కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొన, ఉన్నత చదువులు అభ్యసించేలా విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అదనపు సంచాలకులు లలిత, సెక్టోరియల్ అధికారులు ఎం.భరత్ కుమార్, కె.కృష్ణమూర్తి, జై సత్తయ్య, కె విజయలక్ష్మి, ఏ రాజ్ కుమార్, అన్ని మండలాల విద్యాధికారులు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ పకడ్బందీగా అమలు చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) జూన్ 27**



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల 37, 51,40 డివిజన్ లలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియను మండల తహసిల్దార్ రఫతుల్లా, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్లకు అందిస్తున్న ఎన్యుమరేషన్ ఫారాల ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. జూలై 24వ తేదీ వరకు నిర్వహించే సమగ్ర సవరణ ఇంటింటి కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని, ఈ క్రమంలో బూత్ స్థాయి అధికారులు ఓటర్ల వద్దకు వెళ్లిన సమయంలో ఎన్యుమరేషన్ ఫారం అందించినప్పుడు బి ఎల్ ఓ యాప్ లో మార్క్ చేయాలని తెలిపారు. సదరు ఓటరు ఎన్యుమరేషన్ ఫారం నింపిన తరువాత తిరిగి సేకరించి యాప్ లో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. మరణించిన వారు, గ్రామం వదిలి వెళ్ళిన వారు, 2 అంతకు మించి ఎపిక్ కార్డులు కలిగి ఉండడం అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఒకరికి ఒక ఓటరు గుర్తింపు కార్డు మాత్రమే ఉండేలా స్పష్టమైన జాబితా రూపొందించాలని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాలు నింపిన తరువాత తిరిగి సేకరించి బి ఎల్ ఓ యాప్ లో ఎలాంటి పొరపాట్లు లేకుండా వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని, ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రక్రియను నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## డయల్ యువర్ ఎమ్మెల్యే ప్రోగ్రాం

- 175 సార్లు కాల్ చేసినా కనెక్ట్ కాలేదు అందుకే నా ప్రశ్నలు
- అంబాల మహేందర్ ఓపిడిఆర్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) జూన్ 27**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి శాసనసభ్యులకు సూటి ప్రశ్న. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ(ఒపీడీర్) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు. బెల్లంపల్లి నియోజకవర్గంలో ఈరోజు డైల్ యువర్ ఎమ్మెల్యే ప్రోగ్రాం ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు నిర్వహించడం జరిగినది, కానీ 10 నుండి 11 గంటల వరకు 175 సార్లు కాల్ చేసిన కనెక్ట్ కాలేదు, కాబట్టి శాసనసభ్యులు చేస్తున్న కార్యక్రమాలను స్వాగతిస్తున్నాను, కానీ నేను అడగాల్సిన ప్రశ్నలు పేర్కొనడం జరుగుతుంది. ప్రజల సమస్యలు చెప్పుకోవటానికి వస్తే మీరు అందుబాటులో ఉండడం లేదు. బెల్లంపల్లి పట్టణం ఏర్పడి దాదాపు 100 సంవత్సరాలు ఇప్పటివరకు ఎవరికీ పట్టాలు ఇవ్వలేదు, గత ప్రభుత్వం ఇచ్చిన రిజిస్ట్రేషన్ పట్టాలు పనికిరావు, రెవెన్యూ వారు 170 పిపి లో నిర్మాణాలు చేయటానికి ఎవరికి అనుమతులు లేదంటున్నారు. మీరు రెవెన్యూ పట్టాలు ఎప్పుడు ఇప్పిస్తారు, కెసిఆర్ 76 జీవో పట్టాలు ఆగిపోయాయి బెల్లంపల్లి పట్టణ అభివృద్ధి పేరుతో రోడ్డు వైన్డింగ్ చేపట్టారు కూల్చివేతలు చేపట్టారు నెలలు గడిచిపోయింది రోడ్డు నిర్మాణం ఎప్పుడు చేపడుతారు మున్సిపల్ పాలకులు నిధులు లేవు అంటున్నారు మెయిన్ రోడ్డుకే గతి లేదు సందు గొందుల్లో చిన్న వ్యాపారాలు కబ్జాలు చేశారని వారిది వారే కూల్చుకోవాలని నోటీసులు ఇస్తున్నారు అసలు బెల్లంపల్లి అభివృద్ధికి నిధులు ఉన్నాయా ఎప్పుడు చేపడతారు. ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయి, ఇండ్లు ఉన్నవారికి రిటైర్డ్ కార్మికులు, ఉద్యోగుల కుటుంబాలకు వచ్చాయి దీనిపై విచారణ జరిపి అవకాశం కల్పించినా అధికారులు,మీ పార్టీ నాయకులు పిఏల పై చర్యలు తీసుకుంటారా. గత ప్రభుత్వ హాయంలో టి జి ఐ ఐ సి. బెల్లంపల్లి కన్నాల వద్ద చేపట్టిన ఫుడ్ ప్రాసీడింగ్ యూనిట్ గత ప్రభుత్వం దిగిపోవడంతో ఆగిపోయింది, మీరు దీనిని త్వరితగతిన పూర్తిచేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తారా, ప్రజా పాలన పట్టణ ప్రగతి 90 రోజుల కార్యక్రమం చేపట్టారు, బెల్లంపల్లి వివిధ వార్డుల్లో మున్సిపల్ పాలకవర్గం, అధికారులు గుర్తించిన రోడ్ల డ్రైనేజీలు కాలువలు నిర్మాణం ఎప్పుడు చేయబడతారు. మీ ప్రభుత్వం, స్వయం ఉపాధి తదితర యువత వికాసం, కోసం యువ వికాసం హామీ ఇచ్చింది ఎప్పుడు మీ నియోజకవర్గంలో అమలు చేస్తారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో జరుగుతున్న భూకబ్జాలు, అవకతవకలపై మా వద్ద పూర్తి సమాచారం ఉంది నిరూపిస్తాం అవకాశం ఇస్తారా ముఖాముఖి మాట్లాడదాం. ఈరోజు ఎమ్మెల్యే కార్యక్రమం లో నేను 175 సార్లు కాల్ చేసిన కనెక్ట్ కాలేదు అందుకే నా ప్రశ్నలు. అంబాల మహేందర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ(ఓ పి డి ఆర్,)తెలంగాణ.

## పోలియో చుక్కల కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్**

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజాతీర్పు భైంసా) జూన్ 27**



ఈ నెల 28 న చేపట్టే పోలియో చుక్కల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ పిలుపునిచ్చారు. శనివారం భైంసా లోని తన నివాసంలో ప్రచార పోస్టర్ ను ఆవిష్కరించిన సందర్భంగా అయన మాట్లాడారు. 5 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి చుక్కలు వేయించాలని సూచించారు. పోలియో వ్యాధి రాకుండా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమంలో బాధ్యతగా తల్లితండ్రులు చిన్నారులకు డ్రాప్స్ వేయించాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సర్పంచుల కార్యదర్శి, చింతల బోరి సర్పంచ్ పండిత్ రావ్ పటేల్, వైద్యులు పాల్గొన్నారు.



## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజా తీర్పుభైంసా జూన్ 27**

నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని సిరిపేల్లి, గోడాపూర్, న్యూ సాంవ్లి, కుభీర్, గ్రామాల్లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ పెద్దలను కోల్పోవడం తీరని లోటని పేర్కొంటూ, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకులు,గ్రామ పెద్దలు, పార్టీ కార్యకర్తలు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## విశ్రాంత జీవితం ప్రజాసేవకు అంకితం కావాలి...

**పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ...**

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 27.**

ఉద్యోగ విరమణ అనంతరం ప్రజాసేవకు అంకిత కావాలని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యళ్ళ అమర్నాథ్ రెడ్డి అన్నారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు )ధర్మపురి లో పని చేస్తూ ఈనెల చివరన ఉద్యోగ విరమణ చెందుతున్న టి.పుష్పలత వేణుమాధవ్ స్కూల్ అసిస్టెంట్ బయోసైన్స్ గారి సన్మాన మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ గత 39 సంవత్సరాలుగా పుష్పలత గారు విద్యా సేవలో నిమగ్నమై ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దారని వారన్నారు అనంతరం పుష్పలత ను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి మండల విద్యాధికారి సీతామహాలక్ష్మి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ పి ఆర్ టి యు టి ఎస్ నాయకులు గణేష్ జమున చందన రజిత గోవర్ధన్ ప్రసాద్ కర్ణాకర్ కిరణ్ శివ ప్రసాద్ రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మందమర్రిలో నకిలీ పత్తి విత్తనాలు పట్టివేత

- ముగ్గురు నిందితుల అరెస్ట్

**వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్ జూన్ 27**

రైతులను మోసం చేస్తూ లాభాలు గడించడమే ధ్యేయంగా నకిలీ పత్తి విత్తనాలను విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను మంచిర్యాల జిల్లా మందమర్రి పోలీసులు మరియు వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా జరిపిన తనిఖీల్లో పట్టుకున్నారు. నిందితుల నుండి సుమారు 100 కిలోల నకిలీ పత్తి విత్తనాలతో పాటు, రవాణాకు ఉపయోగించిన రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

**కేసు వివరాలు**

మందమర్రి ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం

?మందమర్రి మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, సిబ్బంది మరియు మందమర్రి పోలీసులు కలిసి శనివారం ఉదయం 08:30 గంటల ప్రాంతంలో చీ౨-363, అందుగులపేట్ శ్రీ కన్వెన్షన్ హాల్ సమీపంలో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో అనుమానాస్పదంగా రెండు బైక్‌ల పై వెళ్తున్న ముగ్గురు వ్యక్తులను ఆపి విచారించగా నకిలీ విత్తనాల గుట్టు రట్టయింది.?అరెస్ట్ అయిన నిందితులు:?మాకినేని రాఘవేంద్ర 39, నివాసం: మధుర నగర్, పాత మంచిర్యాల.?కట్ట నరేష్,41, నివాసం: బురదగూడెం, మందమర్రి.?పుట్టగంటి పవన్ కుమార్,39, నివాసం: బురదగూడెం, మందమర్రి.

**స్వాధీనం చేసుకున్న సొత్తు**



నకిలీ పత్తి విత్తనాలు ఎటువంటి సర్టిఫైడ్ లేబుల్స్, బిల్లులు లేని 100 కిలోల లూజ్ పత్తి విత్తనాలు.

**ద్విచక్ర వాహనాలు:** అపాచీ బైక్ మరియు టీవీఎస్ బైక్

అమాయక రైతులను నకిలీ విత్తనాలతో ముంచే ఇలాంటి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు మరియు వ్యవసాయ శాఖ అధికారులు హెచ్చరించారు. ?రైతులకు నష్టం చేకూరుస్తూ, అక్రమంగా నకిలీ విత్తనాలను రవాణా చేస్తున్న ముఠాను చాకచక్యంగా పట్టుకున్న మందమర్రి ఎస్ఐ, నరేష్ మరియు పోలీస్ కానిస్టేబుళ్లు శ్రీనివాస్, రాకేష్ , చైతన్య, మహేందర్, సంతోష్ లను ఉన్నతాధికారులు హృదయపూర్వకంగా అభినందించారు.

# హుస్నాబాద్ లో భారీ చోరీ... బీభత్సం సృష్టించిన దొంగలు

## పలు షాపుల్లో నగలు, డబ్బు అపహరణ

**హుస్నాబాద్ జూన్ 27 ప్రజా తీర్పు**



హుస్నాబాద్ పట్టణంలో అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. ఏకంగా స్థానిక పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో... అదీ పోలీస్ స్టేషన్ వెనకాలే ఉన్న ఆరు దుకాణాలను లక్ష్యంగా చేసుకుని భారీగా నగదు, విలువైన వస్తువులను అపహరించుకుపోయారు. రక్షణ కల్పించాల్సిన పోలీస్ స్టేషన్‌కు అత్యంత సమీపంలోనే ఈ వరుస దొంగతనాలు జరగడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఇక్కడ చోరీకి గురైన అన్ని దుకాణాలకు ముందు భాగంలో షాపు, వెనకాలే ఇల్లు ఉన్నాయి. నిన్న రాత్రి వ్యాపారులు దుకాణాలు మూసివేసి, వెనకాల ఇళ్లలో నిద్రిస్తున్న సమయాన్ని దుండగులు ఆసరాగా చేసుకున్నారు. అయితే, దొంగలు ముందు వైపు ప్రధాన తాళాలు ఏవీ పగలగొట్టకపోవడంతో... దుండగులు తొలుత భవనం పైకి ఎక్కి, బిల్డింగ్ల పైన మధ్యలో గల మెట్ల ద్వారా కిందికి దిగి లోపలికి చొరబడి ఉంటారని స్థానికులు అనుమానిస్తున్నారు. ఈ అంతర్గత మెట్ల మార్గం గుండానే ఒకదాని తర్వాత ఒకటిగా ఆరు దుకాణాల్లోకి, వాటి వెనుక ఉన్న ఇళ్లలోకి దొంగలు ప్రవేశించి ఉంటారని భావిస్తున్నారు. లోపలికి చొరబడిన దుండగులు ప్రతి షాపులో అందిన కాడికి నగదును పూర్తిగా ఊడ్చేశారు. షాప్ కౌంటర్లలో ఉన్న నగదును అపహరించిన అనంతరం, వెనుక వైపు ఇళ్లలోని బీరువాలను పగలగొట్టి అందులోని నగదు, బంగారు ఆభరణాలు, వెండి వస్తువులతో పాటు పలు విలువైన వస్తువులను అపహరించుకుపోయారు. ఈ చోరీ క్రమంలో బీరువాలోని దుస్తులు, పత్రాలను నేలపై పడేసి, వంటింట్లోకి సైతం చొరబడి అక్కడి వస్తువులను, సామాగ్రిని చెల్లాచేదురు చేశారు. ఉదయం నిద్రలేచి చూసేసరికి కౌంటర్లలోని నగదు, బీరువాలోని బంగారం, వెండి మాయమవ్వడం చూసి బాధితులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఎంత నగదు, బంగారం పోయిందనే వివరాలు తెలియాల్సి ఉంది. కాగా, ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### పోలీస్ స్టేషన్ వెనకాలేనా? వ్యాపారుల ఆవేదన:

శాంతిభద్రతలను పర్యవేక్షించే పోలీస్ స్టేషన్ వెనకాలే, తాము వెనుక గదుల్లో నిద్రిస్తున్న సమయంలోనే దొంగలు ఇంతటి సాహసానికి ఒడిగట్టడంపై వ్యాపార వర్గాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. దొంగలకు పోలీసులంటే భయం లేకుండా పోయిందని, రాత్రి వేళల్లో గస్తీని మరింత ముమ్మరం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు దొంగలు ఏ మార్గం ద్వారా లోపలికి వచ్చారనే కోణంలో సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. పోలీస్ స్టేషన్ సమీపంలోనే ఈ ఘటన జరగడాన్ని సవాల్‌గా తీసుకున్న పోలీసులు, నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు.



# స్వాతంత్ర్యోద్యమ దేశభక్తిని రగిలించిన బంకించంద్ర ఛటర్జీ

## విక్కుర్తి లక్ష్మీనారాయణ, ప్రధానోపాధ్యాయుడు

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు వేములవాడ) జూన్ 27 :**

వందేమాతరం గేయ రచయిత బంకించంద్ర ఛటర్జీ 188వ, జయంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడ లో బంకించంద్ర ఛటర్జీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ “ భారత జాతీయోద్యమానికి ఊపిరిలూది, వందేమాతరం అనే అవర గీతాన్ని అందించిన ప్రముఖ బెంగాలీ నవల రచయిత, కవి మరియు జర్నలిస్ట్ బంకించంద్ర చటర్జీ అని, ఛటర్జీ 1838 జూన్ 27 న పశ్చిమ బెంగాల్ లోని నైహతి సమీపంలో జన్మించారని, సాహితీ సామ్రాట్ గా ప్రసిద్ధి చెందిన ఆయన ఆధునిక బెంగాలీ సాహిత్య వికాసానికి ఎనలేని కృషి చేశారని, కలకత్తా విశ్వవిద్యాలయం నుంచి మొట్టమొదటి పట్టభద్రులలో ఒకరైన ఆయన ప్రెసెడెన్సీ కాలేజీ నుండి బి.ఎ. ఆ తర్వాత న్యాయశాస్త్రం పూర్తి చేశారని, బంకించంద్ర ఛటర్జీ బ్రిటిష్ ప్రభుత్వం లో డిప్యూటీ మేజిస్ట్రేట్ మరియు డిప్యూటీ కలెక్టర్ గా సుమారు మూడు దశాబ్దాల పాటు సేవలు అందించారని,1875 నవంబర్ 7న ఆయన సంస్కృత, బెంగాలీ భాషల మిశ్రమంతో వందేమాతరం గేయాన్ని రచించారని, ఇది భారత స్వాతంత్ర్యోద్యమంలో మరియు జాతీయ గేయం గా దేశానికి అపారమైన స్ఫూర్తినిచ్చిందని,’ ఆనందమఠం ‘నవల భారతీయ సాహిత్య చరిత్రలో ఒక మైలురాయి అని, బెంగాలీ సాహిత్య పునరుజ్జీవనం కోసం 1872 లో ‘ బంగదర్శన్ ‘ అనే సాహిత్య పత్రికను స్థాపించారని, ఆయన బెంగాలీ లో సాహిత్య చక్రవర్తి ( సాహిత్య సామ్రాట్) అని పిలువబడతారని, సరికొత్త సాహిత్య ఒరవడిని సృష్టించి, ప్రజలలో దేశభక్తిని రగిలించిన బంకించంద్ర ఛటర్జీ 1894 ఏప్రిల్ 8న కలకత్తా లో కన్నుమూశారని” పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారద మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# పద్మశాలి బాంధవుల సమస్యలను పరిష్కరించడంలో ముందుంటా

- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వడ్డేపల్లి వెంకటరమణ
- పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం

**హుస్నాబాద్ జూన్ 27 ప్రజా తీర్పు**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన వడ్డేపల్లి వెంకటరమణను హుస్నాబాద్ పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి కుల బాంధవులు ఘనంగా సన్మానించారు. ఆరాధ్య దైవం శ్రీ శివభక్త మార్కండేయ స్వామి ఆలయంలో శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ.. పద్మశాలి కులానికి చెందిన వ్యక్తి హుస్నాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ నామినేటెడ్ పదవిలో ఎంపిక కావడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి పద్మశాలి సంఘానికి సంబంధించిన సమస్యలు, అభివృద్ధి అవసరాలను తీసుకెళ్లి సహకారం అందించాలని వెంకటరమణను కోరారు. సన్మానానికి స్పందించిన వడ్డేపల్లి వెంకటరమణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, పదవిని బాధ్యతగా స్వీకరించానని అన్నారు. పద్మశాలి సంఘానికి సంబంధించిన సమస్యలు, అభివృద్ధి అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని, దీనిని తన బాధ్యతగా కాకుండా సంఘానికి చేసే సేవగా భావిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు బూర్ల రాజయ్య, హుస్నాబాద్ మున్సిపల్ 3వ వార్డు కౌన్సిలర్ కొండ రజిత సత్యనారాయణ, మార్కండేయ ఆలయ కమిటీ అధ్యక్షుడు వెల్దండి లక్ష్మీపతి, చేనేత రాష్ట్ర నాయకుడు గాజుల భగవాన్, పట్టణ ఉపాధ్యక్షుడు గూళ్ల కనకయ్య, పట్టణ, మండల మహిళా అధ్యక్షురాలు వడ్డేపల్లి అరుణ, పంతం కన్యాకుమారి, హుస్నాబాద్ పట్టణ పద్మశాలి సంఘ సభ్యులు, కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించిన నిర్మల్ జిల్లా షీ టీమ్‌ను అభినందించిన జిల్లా ఎస్పీ

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 27(ప్రజాతీర్పు ):**

రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ పనితీరు కనబరిచి మొదటి స్థానం సాధించిన నిర్మల్ జిల్లా షీ టీమ్ సభ్యులను జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల శనివారం జిల్లా భరోసా కేంద్రాన్ని సందర్శించి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, మహిళలు, బాలికల భద్రతకు షీ టీమ్ అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించడం, ఫిర్యాదులపై తక్షణ స్పందనతో సమర్థవంతంగా విధులు నిర్వహించడం వల్లే రాష్ట్ర స్థాయిలో ఈ ఘనత సాధించారని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా మరింత సమర్థవంతంగా పనిచేసి జిల్లా పోలీసులకు మరిన్ని విజయాలు తీసుకురావాలని సూచించారు. రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించడం జిల్లా పోలీసు శాఖకు గర్వకారణమని పేర్కొంటూ, షీ టీమ్ ఇన్‌చార్జ్ ఎస్ఐ ఎం. నర్సయ్యతో పాటు షీ టీమ్ సభ్యుల సేవలను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



# 95 లక్షల నిధుల ప్రొసీడింగ్ కాపీలను అందజేసిన ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే, ప్రజాతీర్పు భైంసా) జూన్ 27**

- ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలిపిన గన్నోరా కోతుల్ గావ్ గ్రామ సర్పంచ్‌లు

అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలను ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ గన్నోరా, కోతుల్ గాం గ్రామ సర్పంచ్ లకు అందజేశారు. గన్నోరా గ్రామానికి రైతుల ధాన్యం నిలువ కోసం 30 లక్షల రూపాయలతో గోదాం నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. అదే విధంగా కోతుల్ గాం గ్రామం లో సిసి రోడ్ల నిర్మాణానికి 20 లక్షల రూపాయల నిధులు, వంతెన నిర్మాణానికి 45 లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా సర్పంచులు, సంబంధిత గ్రామాల నాయకులు ఎమ్మెల్యేను సన్మానించి, కృతజ్ఞతలు చెప్పారు. గ్రామాల అభివృద్దే తన ధ్యేయం అని దశలవారీగా నిధులు మంజూరు చేస్తానన్నారు. కార్యక్రమంలో సర్పంచులు అప్పలరాజు, భూమేష్, మాజీ ఎంపిటిసి లక్ష్మీనారాయణ, నాయకులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన రాణా ప్రతాప్ రెడ్డి

**నర్సంపేట జూన్ 27 ప్రజా తీర్పు**

నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన బీజేపీ నాయకులు కడియాల విజయ్ బంధువు తేజశ్రీ శ్రీకాంత్ చారి వివాహ వేడుకకు లిబీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ జిల్లా కార్యదర్శి తడుక అశోక్ ,మండల అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ ,మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నాగరాజు ,మండల ఉపాధ్యక్షుడు బత్తిని కుమారస్వామి ,నాయకులు పెరుమాండ్ల కోటి , కొండ్లె రమేష్ ,వల్లే పర్వాతలు ,మురికి మనోహర్ ,తిమ్మాపురం శివ , కొనుకటి సుధాకర్ ,మధుకర్ ,చెంచు వినయ్ పాల్గొన్నారు.



# ఆత్మహత్య కేసులో న్యాయం చేసిన పోలీసులకు మృతుడి తల్లి ఘన సన్మానం

- నిందితులకు శిక్షలు పడటంతో దర్యాప్తు అధికారులను అభినందించిన తిరుపతమ్మ
- మిగిలిన నిందితులకు కూడా శిక్షలు పడేలా జిల్లా కోర్టులో అప్పీల్ చేస్తానని వెల్లడి

**అశ్వారావుపేట, జూన్ 27,(ప్రజా తీర్పు )**

అశ్వారావుపేట మండలం పేరాయిగూడెంకు చెందిన తగరం ముత్యాలరావు ఆత్మహత్య కేసులో ఐదుగురు నిందితులకు కొత్తగూడెం కోర్టు జైలు శిక్షలు విధించిన నేపథ్యంలో, కేసు దర్యాప్తును సమర్థంగా నిర్వహించిన పోలీసు అధికారులను మృతుడి తల్లి తగరం తిరుపతమ్మ అశ్వారావుపేట పోలీస్ స్టేషన్‌లో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసిన అప్పటి ఎస్ఐ వేల్పుల వెంకటేశ్వరరావు, ఎస్ఐ మధుప్రసాద్, కోర్టు కానిస్టేబుళ్లు బి. నాగేశ్వరరావు, ప్రశాంత్‌తో పాటు ప్రస్తుతం అశ్వారావుపేట సీఐ నాగరాజు, ఎస్ఐ యయాతి రాజులను ఆమె అభినందించారు. తమ కుమారుడి మరణానికి కారణమైన నిందితులకు కోర్టు శిక్షలు విధించడంతో న్యాయం జరిగిందనే సంతృప్తి కలిగిందని తిరుపతమ్మ భావోద్వేగంగా తెలిపారు. ఈ తీర్పుతో తన కుమారుడి ఆత్మకు శాంతి చేకూరిందని పేర్కొన్నారు. అలాగే ఈ కేసులో ఇంకా శిక్ష పడని మిగిలిన నిందితులకు కూడా చట్టపరంగా శిక్షలు పడేలా జిల్లా కోర్టులో అప్పీల్ దాఖలు చేస్తానని తిరుపతమ్మ స్పష్టం చేశారు. న్యాయం కోసం చివరి వరకు పోరాటం కొనసాగిస్తానని ఆమె తెలిపారు.

# హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు

- తహసీల్దార్ కార్యాలయం, రహదారుల అభివృద్ధికి రూ.151 కోట్లు మంజూరు!

**హుస్నాబాద్ జూన్ 27 ప్రజా తీర్పు**



హుస్నాబాద్ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసింది. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు పరిపాలనా అనుమతులు లభించాయి. కొత్తగా ఏర్పడిన అక్కన్నపేట మండల కేంద్రంలో ఆధునిక వసతులతో కూడిన నూతన తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ. 2.25 కోట్లు కేటాయించింది. దీంతో స్థానిక ప్రజల రెవెన్యూ ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం లభించనుంది. మరోవైపు నియోజకవర్గ పరిధిలోని హనుమకొండ, కరీంనగర్, సిద్దిపేట జిల్లాల పరిధిలోని 8 ప్రధాన రహదారులను హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హామ్) ద్వారా రూ. 148.97 కోట్లతో 74.49 కి.మీ మేర అభివృద్ధి చేయనున్నారు. ఇందులో కోహెడ–దేవక్కపల్లి, హుస్నాబాద్–అక్కన్నపేట రహదారుల విస్తరణ పనులు కీలకమైనవి. ఈ నిధుల మంజూరుపై హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ధన్యవాదాలు తెలిపారు. రహదారుల అభివృద్ధితో గ్రామీణ ప్రాంతాలకు రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని మంత్రి పేర్కొన్నారు.

# మౌనమేల మోదీ?.. అయోధ్య ఆలయ విరాళాల దుర్వినియోగంపై మాట్లాడరా?

అయోధ్య: ‘స్వయంగా నేను అవినీతికి పాల్పడను. ఇతరులు అవినీతి చేయడానికి అంగీకరించను’ అంటూ ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభల్లో తరచూ చెప్తుంటారు. ‘పని చేయని, అవినీతికి పాల్పడిన అధికారులతో నిర్బంధ పదవీ విరమణ చేయించడానికి మంత్రులు వెంటనే వారి వివరాలను నాకు అందజేయాలి’ అంటూ 2019లో అమాత్యులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. ‘గుజరాతీ వ్యాపారులు విదేశాల్లో దాచి ఉంచిన కోట్ల రూపాయలను భారత్‌కు రప్పిస్తా, ప్రతి భారతీయుడి ఖాతాలో రూ. 15 లక్షలు వేయిస్తా’ అంటూ ఎన్నికల ముందు హామీ ఇచ్చారు. అవినీతి పేరెత్తితో చాలు తీవ్రంగా గర్జించే ప్రధాని నరేంద్ర మోదీ కోట్లాది రూపాయల దేవుడి సొమ్మును స్వయాన భక్తులుగా చెప్పుకునే వారే స్వాహా చేస్తుంటే మౌనంగా ఎందుకు ఉన్నారంటూ ‘వైర్’ న్యూస్ వెబ్‌సైట్ తన కథనంలో ప్రశ్నించింది. అయోధ్య నిధుల దుర్వినియోగం రూ.లక్షల నుంచి రూ.1400 కోట్ల వరకు ఎంతైనా ఉండవచ్చునని పేర్కొంది. అయోధ్యరాముడి నిధులను పాపభీతి లేకుండా కొందరు కైంకర్యం చేసినా మోదీ మౌనాన్ని వీడరా? అని పేర్కొంది. నిధుల దుర్వినియోగంపై ఒక్క ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయకుండా 12 రోజుల పాటు సిట్‌తో దర్యాప్తు చేయడాన్ని సీనియర్ పాత్రికేయులు పీ రామన్ ప్రస్తావించారు. ఈ దారుణం వెనుక ఉన్న స్వపక్షీయులను రక్షించడానికి చేసే ప్రయత్నంగా దీన్ని పేర్కొన్నారు. ఆరంభం నుంచే అయోధ్య ఆలయ ప్రాజెక్ట్ అనేక రకాల మోసాలు, అక్రమాలకు నిలయంగా మారింది.



అనుమానాస్పద భూ లావాదేవీలు సహా అయోధ్యకు సంబంధించిన ఆరు వివాదాల స్వభావాన్ని గతంలోనే తాము వివరించినట్టు ది వైర్ తన కథనంలో పేర్కొంది.

### ఇష్టారాజ్యంగా నిబంధనల ఉల్లంఘన

అయోధ్యలో విరాళాల దుర్వినియోగం, లెక్కింపులో అక్రమాలపై ఇప్పటికే తాత్కాలిక నివేదికను అందజేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) తన దర్యాప్తులో హుండీల నిర్వహణలో పలు భారీ లోపాలు, అక్రమాలను కనుగొంది. ముఖ్యంగా పలు విభాగాల్లో ప్రామాణిక కార్యాచరణ విధానాలు (ఎస్‌వోపీలు) పాటించని విషయాన్ని ఎత్తిచూపింది. నగదు లెక్కింపు సమయంలో సెక్యూరిటీ గార్డును ఏర్పాటు చేయడం, లెక్కింపు గది నుంచి సిబ్బంది లోపలికి, బయటకు వెళ్లేటప్పుడు తనిఖీ చేయడం, విరాళాలు, లెక్కింపునకు సంబంధించిన సీసీ టీవీ ఫుటేజ్‌ను 180 రోజుల పాటు భద్రపర్చడం వంటి విధానాలను ఉల్లంఘించారని తెలిపింది.

# అక్రమాలను ప్రశ్నించినందుకే మాపై దాడులు.. పోలీస్ స్టేషన్ లో తప్పుడు ఫిర్యాదులు..




### చిన్న ఓదాల గ్రామస్థుల ఆరోపణ

**మంథని, జూన్-27 (ప్రజాతీర్పు)**

మంథని మండలంలోని చిన్న ఓదాల గ్రామంలో అటవీ భూముల కబ్జాలు, అక్రమ ఇసుక రవాణాను ప్రశ్నించినందుకే మోతుకు రాజబాబు అనే వ్యక్తి తమపై దాడులు చేసి, ఇప్పుడు తమపైనే అసత్య ప్రచారాలు చేస్తు, పోలీస్ స్టేషన్ లో తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని చిన్న ఓదాల గ్రామానికి చెందిన చిట్టవేన హరీష్, మోతుకు అశోక్ లు ఆరోపించారు. శనివారం మంథని ప్రెస్ క్లబ్‌లో వారు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్న ఓదాల గ్రామానికి చెందిన మోతుకు రాజబాబు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడినని చెప్పుకుంటూ గ్రామంలో అక్రమాలకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. సుమారు ఐదు ఎకరాల అటవీ భూమిని కబ్జా చేసి సాగు చేస్తున్నారని, ఆ కబ్జాను అడ్డుకునేందుకు ప్రయత్నించిన తమపై దుర్భాషలాడుతూ కక్ష పెంచుకుని దాడులకు పాల్పడ్డారని పేర్కొన్నారు. గ్రామంలో ట్రాక్టర్లు, లారీల ద్వారా అక్రమంగా ఇసుక రవాణా జరుగుతోందని, ఆ విషయాన్ని ప్రశ్నించినందుకు తమపై దాడులు చేయడంతో పాటు తమపైనే పోలీస్ స్టేషన్‌లో తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని ఆరోపించారు. ఇటీవల జరిగిన ఘటనకు ఎలాంటి సంబంధం లేని మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ పేరు, గ్రామ సర్పంచ్ నాగుల రాజయ్య పేరును ఈ వివాదంలోకి లాగడం ఆశ్చర్యకరమని వారు వ్యాఖ్యానించారు. అటవీ భూముల కబ్జాలపై సంబంధిత అటవీ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని, అధికారులు కూడా కబ్జాదారులకే వత్తాసు పలుకుతున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. తమపై రాళ్లతో దాడి చేశారని, నానా దుర్భాషలాడారని, ఆ ఘటనకు సంబంధించిన వీడియోను విలేకరులకు చూపుతున్నామన్నారు. అటవీ భూముల కబ్జాలు, అక్రమ ఇసుక రవాణాపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరారు. ఈ విలేకరుల సమావేశంలో గ్రామస్తులు చిట్టవేన గణపతి, మోతుకు భాస్కర్, జంజర్ల మొగిలి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న మున్సిపల్ అధికారులు

**హుస్నాబాద్ జూన్ 27 ప్రజా తీర్పు**

పట్టణంలోమున్సిపల్ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజల సమస్యలకు పరిష్కారం చూపడంలో మున్సిపల్ అధికారులు వైఫల్యం చెందారని నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేపట్టారు. శనివారం మున్సిపల్ కార్యాలయం ముందు నేలపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే పట్టణంలో అక్రమ కట్టడాల నిర్మాణాలు జరుగుతున్నాయని ఆరోపించారు. అభివృద్ధి పనుల్లో భాగంగా సీసీ రోడ్లు మరియు మురికి కాలువల నిర్మాణాలు నాణ్యత లేకుండా జరుగుతున్నాయని అన్నారు. పట్టణంలో అక్రమ ఇంటి నిర్మాణాలు జరుగుతున్నాయని ప్రజలు ఫిర్యాదు చేస్తే టౌన్ టౌన్ ప్లానింగ్ అధికారి ఏ మాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణ చేశారు. ప్రజల కోసం పనిచేయని అధికారులను వెంటనే బదిలీ చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరారు. ప్రజా సమస్యలను ఇకనైనా పట్టించుకోకపోతే ఉద్యమాలకు దిగుతామని హెచ్చరించారు. అలాగే ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించినట్లయితే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.

## శాస్త్రీయమైన విద్యా విధానాన్ని అమలు చేయాలి

- కామన్ స్కూల్ విద్యా విధానాన్ని అమలు చేయాలి
- ప్రైవేట్ స్కూల్ ఫీజుల దోపిడి అరికట్టాలి
- ఏ ఐ ఎఫ్ డీ ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు జన్ను రమేష్

**నర్సంపేట జూన్ 27 ప్రజా తీర్పు**



ఈరోజు స్థానిక చెన్నారావు పేట మండల కేంద్రంలో ఏ ఐ ఎఫ్ డీ ఎస్ (అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య) ఆధ్వర్యంలో పాల్గొని రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా విధానంలో శాస్త్రీయమైన విద్య విధానాన్ని అమలు చేయాలని అన్నారు రాష్ట్రంలో విద్య అనేది అందరికీ సమానంగా ఉండాలని కామన్ స్కూల్ విద్యా విధానాన్ని అమలు చేయాలని అన్నారు ఈరోజు రాష్ట్రంలో ప్రవేట్ స్కూల్లో ఫీజుల దోపిడీ విపరీతంగా పెరిగిపోయిందని అందని ద్రాక్ష లాగా ప్రవేట్ స్కూల్లో ఆకాశాన్ని అందని విధంగా ఫీజులు వసూలు చేస్తున్నారని షూ ,బెల్టు ,యూనిఫామ్, ప్రవేట్ స్కూల్ లో విద్యార్థులను వారి యొక్క తల్లిదండ్రులను పాఠశాలలో తీసుకోవాలని మభ్యపెడుతున్నాయని అన్నారు విద్యను వ్యాపారం చేస్తున్నాయని అన్నారు ప్రైవేటు పాఠశాలలలో కనీస సౌకర్యాలు లేవని ఇరుకు ఇరుకు గదుల లో విద్య బోధన చేస్తున్నారని అన్నారు , సరైన మెయింటెనెన్స్ ప్లే గ్రౌండ్ , ఫైర్ సేఫ్టీ అభివృద్ధి లేని పాఠశాలలో ఉన్నాయని గుర్తింపు లేని పాఠశాలలు ఉన్నాయని మండిపడ్డారు ఇప్పటివరకు అధికారులు స్థానిక డివో ,ఎంఈఓ ఏ ఒక్క ప్రైవేటు స్కూళ్లను తనిఖీ చేయలేని పరిస్థితి ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్రంలో ప్రభుత్వ యూనివర్సిటీలకు , ప్రభుత్వ పాఠశాలలకు ,గురుకులాలకు, సంక్షేమ హాస్టళ్లకు, మోడల్ స్కూల్ లకు, కస్తూరిబా హాస్టళ్లకు, అధిక నిధులు విడుదల చేసి అభివృద్ధి పరచాలని ప్రైవేటుకు దీటుగా సౌకర్యాలు కల్పించాలని అన్నారు.

## భూ రక్షణ సమితి నియోజకవర్గ ఇంచార్జి గా వేముగంటి వెంకటస్వామి నియామకం.

**హుస్నాబాద్ జూన్ 27 ప్రజా తీర్పు**



సామాజిక సేవలను గుర్తించి తెలంగాణ భూ రక్షణ సమితి హుస్నాబాద్ నియోజకవర్గం ఇన్చార్జిగా వేముగంటి వెంకటస్వామిని నియమించడం జరిగిందని తెలంగాణ భూ రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. వెంకటస్వామి చేసినటువంటి సామాజిక సేవలను గుర్తించి హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించినందుకు తెలంగాణ భూ రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య కు మరియు ఈ నియామకానికి సహకరించిన దబ్బెట రమేష్ కు , నత్తి కోర్నెల్ కు మరియు రాజేష్ ఖన్నా కు వెంకటస్వామి కృతజ్ఞతలు తెలియజేశారు. వారి యొక్క నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు గాను నియోజకవర్గంలోని అసైన్డ్ భూములు, ఇనాం భూములు, ప్రభుత్వ భూములకు యాజమాన్యపు హక్కు కల్పించే విధంగా ప్రభుత్వంతో, ప్రజలతో మమేకమై పట్టాలు ఇప్పించడానికి ప్రయత్నం చేస్తానని చెప్పారు.



## ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజులపై ఎంఈఓకు ఫిర్యాదు

**నర్సంపేట, జూన్ 27 ప్రజా తీర్పు**

: నర్సంపేట మండలంలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేయడంతో పాటు, పాఠశాలల ద్వారానే అధిక ధరలకు పాఠ్యపుస్తకాలు, నోట్స్ విక్రయిస్తున్నాయని ఆరోపిస్తూ మండల విద్యాధికారి (ఎంఈఓ)కి ఫిర్యాదు అందింది. ఫిర్యాదులో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నాయని, పుస్తకాలు, నోట్స్‌ను బయట మార్కెట్‌లో కొనుగోలు చేసే అవకాశం ఇవ్వకుండా అధిక ధరలకు విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. దీంతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల వసూళ్లు, పాఠ్యపుస్తకాల విక్రయాలపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘించిన యాజమాన్యాలపై తగిన చర్యలు తీసుకోవాలని ఎంఈఓను కోరారు. విద్యార్థులు, తల్లిదండ్రుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని ఫిర్యాదుదారులు విజ్ఞప్తి చేశారు



## ఓటర్ల జాబిత ప్రత్యేక సమగ్ర ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పర్యవేక్షించారు

**వినోద్, ప్రజా తీర్పు,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా.**

ఓటర్ల జాబిత ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా శనివారం కీసర మండలంలోని యాద్గార్ పల్లిలో జరుగుతున్న సర్ ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పర్యవేక్షించారు. బిఎల్ఓ లు ఇంటింటికి అందిస్తున్న ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్ని ఎన్రోల్ మెంట్ పత్రాలు ఇచ్చారని, ఒక్కొక్కరికి ఎన్ని ఎన్రోల్ మెంట్ పత్రాలు ఇస్తున్నారని, ఎన్రోల్ మెంట్ యాప్ ద్వారా అప్ లోడ్ చేసే ప్రక్రియను బిఎల్ఓ ను అడిగి తెలుసుకున్నారు. ఒక్కొక్కరికి రెండు పత్రాలు అందజేస్తున్నామని, సెల్ ఫోన్ లో క్యూఆర్ కోడ్ ద్వారా అప్ లోడ్ చేస్తున్నామని బిఎల్ ఓలు వివరించారు. పత్రాలు ఇచ్చిన తరువాత తప్పనిసరిగా యాప్ లో అప్ లోడ్ చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో కీసర తహసీల్దార్ యాదగిరి రెడ్డి, ఆర్ఐ మహేందర్, బిఎల్ ఓలు, పార్టీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## లీడ్ గ్రంథాలయాన్నిలి సందర్శించిన జనసేన నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ లిశివకోటి యాదవ్

**నర్సంపేట జూన్ 27 ప్రజా తీర్పు**




లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యులు శ్రీ "కాసుల రవికుమార్" ఆహ్వానం మేరకు ఈరోజు నియోజకవర్గ నాయకులు లి"మేరుగు శివకోటి యాదవ్" వారిని కలిసి, వారి ఇంట్లోనే స్వయంగా ఏర్పాటు చేసుకున్న వందలాది మందికి ఉపయోగపడే "లీడ్ గ్రంథాలయాన్ని" సందర్శించి తమ సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది. అలాగే ఈ సందర్భంగా రవికుమార్ పుస్తక పఠన ఆవశ్యకతను తెలియజేసే తాను స్వయంగా రచించిన కొన్ని పుస్తకాలను శివకోటి యాదవ్ కు బహూకరించడం జరిగింది. ఈ సందర్భంగా శివ కోటి యాదవ్ మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థుల వికాసమే లక్ష్యంగా గత 20 సంవత్సరాలుగా కృషి చేస్తున్న కవి,ఉపాధ్యాయుడు,గ్రంథాల ఉద్యమకారుడు కాసుల రవికుమార్ సేవలు అభినందనీయం, ఆదర్శం,గొప్పవని తెలిపారు.అలాగే విద్యార్థుల భవిష్యత్తు కోసం లీడ్ ఫౌండేషన్ నిర్వహించే కార్యక్రమాలలో తమ వంతు భాగస్వామ్యం తప్పకుండా ఉంటుంది అని అన్నారు.




## ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజులపై ఎంఈఓకు ఫిర్యాదు

**నర్సంపేట, జూన్ 27, ప్రజా తీర్పు ప్రతినిధి:**

నర్సంపేట మండలంలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేయడంతో పాటు, పాఠశాలల ద్వారానే అధిక ధరలకు పాఠ్యపుస్తకాలు, నోట్స్ విక్రయిస్తున్నాయని ఆరోపిస్తూ మండల విద్యాధికారి (ఎంఈఓ)కి ఫిర్యాదు అందింది. ఫిర్యాదులో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నాయని, పుస్తకాలు, నోట్స్‌ను బయట మార్కెట్‌లో కొనుగోలు చేసే అవకాశం ఇవ్వకుండా అధిక ధరలకు విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. దీంతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలుతీవ్రఇబ్బందులుఎదుర్కొంటున్నాయని తెలిపారు.ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల వసూళ్లు, పాఠ్యపుస్తకాల విక్రయాలపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘించిన యాజమాన్యాలపై తగిన చర్యలు తీసుకోవాలని ఎంఈఓను కోరారు. విద్యార్థులు, తల్లిదండ్రుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని ఫిర్యాదుదారులు విజ్ఞప్తి చేశారు.



## నూతన సీసీ రోడ్ నిర్మాణం ప్రారంభించిన.. ఎక్లాస్ పూర్ సర్పంచ్ బొడ్డు రజిత శ్రీనివాస్

**మంథని, జూన్-27(ప్రజాతీర్పు)**

మంథని మండలంలోని ఎక్లాస్పూర్ గ్రామంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఈజిఎస్) నిధుల ద్వారా 1వ వార్డు లో ప్రైమరీ స్కూలు నుండి తోట శ్రీనివాస్ ఇంటి వరకు సిసి రోడ్డు నిర్మాణము పనులు సర్పంచ్ బొడ్డు రజిత శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బండి లావణ్య శంకర్, పంచిక దేవేందర్, గంట ప్రశాంత్, గుడిమల్ల తిరుపతి, గువ్వల రాజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెరవేన లింగయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ పెండ్లి ప్రభాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి పెరవేనా రాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాధారపు నితీష్, గ్రామ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఈ-కామర్స్ సంస్థల ఆఫర్లు షురూ

**ఈ-కామర్స్ సంస్థల ఆఫర్లు షురూ ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ మళ్లీ ప్రైమ్‌డే ఉత్సవాన్ని జరుపుకోనున్నట్టు ప్రకటించింది. జూలై 4 నుంచి 6 వరకు మూడు రోజుల పాటు జరుగనున్న పదో ఎడిషన్ ప్రైమ్‌డే ఉత్సవాల్లో అన్ని రకాల ఉత్పత్తులపై భారీ రాయితీలను అందించను న్నది.**




### జూలై 4 నుంచి అమెజాన్ ప్రైమ్‌డే

న్యూఢిల్లీ, జూన్ 27: ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ మళ్లీ ప్రైమ్‌డే ఉత్సవాన్ని జరుపుకోనున్నట్టు ప్రకటించింది. జూలై 4 నుంచి 6 వరకు మూడు రోజుల పాటు జరుగనున్న పదో ఎడిషన్ ప్రైమ్‌డే ఉత్సవాల్లో అన్ని రకాల ఉత్పత్తులపై భారీ రాయితీలను అందించను న్నది. ప్రైమ్ మెంబర్లకు అన్ని రకాల ఉత్పత్తులపై 60 శాతం వరకు రాయితీ లభించనున్నది. ప్రైమ్ మెంబర్లపై వసూలు చేసే ఫీజును రూ.500 తగ్గించింది. దీంతో రూ.999 చెల్లించి ప్రైమ్ మెంబర్లుగా చేరవచ్చునని తెలిపింది. కస్టమర్ల అదేరోజు, ఆ తర్వాతి రోజు అందించడానికి ఇప్పటికే వేలాది మంది తాత్కాలిక ఉద్యోగులను నియమించుకున్నది.

### 28 నుంచి జియోమార్ట్ ఆఫర్లు

దేశంలో అతిపెద్ద డిజిటల్ కామర్స్ సేవలు అందించే జియోమార్ట్..ఈ నెల 28 నుంచి 30 వరకు మూడు రోజులపాటు దిగి ఉత్సవ్ పేరుతో ప్రత్యేక ఆఫర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ ఆఫర్ల కింద గృహోపకరణాలు, హోమ్ కేర్ ఎలక్ట్రానిక్స్, టెక్నాలజీ యాక్సెసరీస్, ఎంపిక చేసిన 5జీ స్మార్ట్‌ఫోన్లను తక్కువ ధరకే విక్రయిస్తున్నది. రూ.12,499కే పోకో ఫోన్, రూ.19,999కే సామ్‌సంగ్ గెలాక్సీ ఎఫ్35 స్మార్ట్‌ఫోన్‌ను అందించనున్నది.

# నాకౌట్‌కు చిట్టి దేశం..



మెగా టోర్నీలో సంచలన ప్రదర్శన చేస్తున్న చిన్న జట్టు కాబోవెర్డె నాకౌట్ చేరుకొని చరిత్ర సృష్టించింది. వరల్డ్ కప్‌లో నాకౌట్ రౌండ్‌కు అర్హత సాధించిన అతి చిన్న దేశంగా రికార్డుకెక్కింది. తొలి రెండు మ్యాచ్‌ల్లో స్పెయిన్, ఉరుగ్వేను నిలువరించిన కాబో.. గ్రూప్-హెచ్‌లో తమ ఆఖరి పోరులో 0-0తో సౌదీ అరేబియాతో డ్రా చేసుకుంది. దాంతో మూడు పాయింట్లతో రెండో స్థానంలో నిలిచి రౌండ్-32లో అడుగు పెట్టింది. 40 ఏండ్ల వెటరన్ గోల్ కీపర్ వోజిన్హా ఈ మ్యాచ్‌లోనూ ప్రత్యర్థికి అడ్డు గోడలా నిలిచి కాబో విజయంలో కీలక పాత్ర పోషించాడు. మూడు కీలక సేవ్స్ చేసి సౌదీని దెబ్బకొట్టాడు. ఏడు ప్రయత్నాల తర్వాత వరల్డ్ కప్‌నకు క్వాలిఫై అయిన ఆ జట్టు అరంగేట్రంలోనే గ్రూప్ దశను విజయవంతంగా దాటింది. గ్రూప్‌లో ఒక్క గెలుపు లేకున్నా ముందంజ వేసిన కాబో.. జూలై 4న జరిగే రౌండ్32 పోరులో డిఫెండింగ్ చాంప్ అర్జెంటీనా తలపడనుంది. మరో మ్యాచ్‌లో స్పెయిన్ 1-0తో ఉరుగ్వేను ఓడించి గ్రూప్-హెచ్ టాపర్‌గా ముందంజ వేసింది.



## సిరీస్ సమం చేయాలని..

### నేడు ఐర్లాండ్‌తో భారత్ రెండో టీ20

### సా.6 నుంచి సోనీ స్పోర్ట్స్‌లో

రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడేందుకు గాను ఐర్లాండ్ పర్యటనకు వెళ్లిన టీమిండియాకు తొలి మ్యాచ్‌లో అనూహ్య పరాభవం ఎదురవగా.. ఆదివారం మెన్ ఇన్ బ్లూ ఆతిథ్య జట్టుతో రెండో టీ20 ఆడనుంది. ఫస్ట్ మ్యాచ్‌లో అంతగా అనుభవం లేని ఐరిష్ బౌలర్ల ధాటికి కుదేలైన భారత బ్యాటింగ్ లైనప్.. ఈ పోరులో సత్తాచాటితేనే సిరీస్‌ను సమం చేసే అవకాశం ఉంటుంది. ఇంగ్లండ్‌తో రాబోయే ఐదు మ్యాచ్‌ల సిరీస్‌కు ముందు కొత్త కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌కు ఇది సవాల్‌తో కూడుకున్నదే. ఈ మ్యాచ్‌లో అయినా వండర్ కిడ్ వైభవ్ సూర్యవంశీకి టీమ్ మేనేజ్‌మెంట్ గ్రీన్ సిగ్నల్ ఇస్తుందో? లేదో? చూడాలి.

## టీ9 చాలెంజ్ గోల్ఫ్ చాంప్ బంకర్ బస్టర్స్



టీ9 చాలెంజ్ నాలుగో సీజన్ గోల్ఫ్ టోర్నమెంట్‌లో డిఫెండింగ్ చాంపియన్ బంకర్ బస్టర్స్ మళ్లీ విజేతగా నిలిచింది. గచ్చిబౌలి బౌల్డర్ హిల్స్ గోల్ఫ్- కంట్రీ క్లబ్‌లో శనివారం హోరాహోరీగా జరిగిన ఫైనల్లో బంకర్ బస్టర్స్ జట్టు 4.53.5 తేడాతో దాసోస్ బై మహి జట్టుపై విజయం సాధించి టైటిల్‌ను నిలబెట్టుకుంది. బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్ మెంబర్ చాముండేశ్వర్‌నాథ్, టీ గోల్ఫ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఎన్ఆర్ఎన్ రెడ్డి, డాక్టర్ కాసు ప్రసాద్ రెడ్డి విజేతకు ట్రోఫీ అందజేశారు.

## డెంబెలే ఫ్రాన్స్ తీన్‌మార్

### ఫస్టాఫ్‌లోనే మూడు గోల్స్‌తో ఉస్మాన్ డెంబెలే రికార్డు



గత ఎడిషన్ రన్నరప్ ఫ్రాన్స్ ఫిఫా వరల్డ్‌కప్‌లో పంజా విసురుతోంది. తొలి రెండు మ్యాచ్‌ల్లో స్టార్ ప్లేయర్ కిలియన్ ఎంబాపె డబుల్ ధమాకా మోగిస్తే.. మూడో మ్యాచ్‌లో ఆ జట్టు ఫార్వర్డ్ ఉస్మాన్ డెంబెలే తొలి అర్ధభాగంలోనే మూడు గోల్స్‌తో మురిపించాడు. ఉస్మాన్ హ్యాట్రిక్ గోల్స్ రికార్డుతో భారత కాలమానం ప్రకారం శనివారం తెల్లవారుజామున జరిగిన గ్రూప్-ఐ మ్యాచ్‌లో ఫ్రాన్స్ 4-1తో నార్వేపై ఘన విజయం సాధించింది. వరుసగా మూడో విజయంతో గ్రూప్‌లో అగ్రస్థానంతో నాకౌట్‌కు రెడీ అయింది. ఈ పోరులో ఓడినా నార్వే కూడా రెండో స్థానంతో రౌండ్-32 దశకు అర్హత సాధించింది. 2025 బాలన్ డి ఓర్ విజేత అయిన డెంబెలే మ్యాచ్ ఫస్టాఫ్‌లోనే వరుస గోల్స్‌తో నార్వే డిఫెన్స్‌ను బెంబేలెత్తించాడు. 1994 ప్రపంచకప్ తర్వాత ఒక మ్యాచ్ తొలి అర్ధభాగంలోనే హ్యాట్రిక్ సాధించిన తొలి ఆటగాడిగా నిలిచాడు. ఈ పోరులో ఫ్రాన్స్ ఆట మొత్తం డెంబెలే చుట్టే తిరిగింది. మ్యాచ్ మొదలైన ఏడో నిమిషంలో ఎంబాపె అందించిన పాస్‌ను అతను కుడికాలితో అద్భుతషాట్ కొట్టి జట్టుకు తొలి ఆధిక్యం అందించాడు 20వ నిమిషంలో మరోసారి బంతిని అందుకున్న అతను ముగ్గురు డిఫెండర్ల మధ్య ఖాళీని వాడుకుంటూ ఎడమకాలితో షాట్ కొట్టి నెట్‌లోకి పంపడంతో ఫ్రాన్స్ 2-0తో లీడ్‌లోకి వచ్చింది. అయితే, డెంబెలే రెండో గోల్ కొట్టిన 14 సెకండ్లలోనే నార్వే ఆటగాడు థెలో ఆస్‌గార్డ్ తమ జట్టుకు తొలి గోల్ అందించి ప్రత్యర్థి ఆధిక్యాన్ని 2-1కి తగ్గించాడు. అయినా మరో ఎండ్‌లో డెంబెలే అస్సలు తగ్గలేదు. 32వ నిమిషంలో రైట్ కార్నర్‌లో బంతిని అందుకున్న అతను మరో ఖతర్నాక్ కిక్‌తో హ్యాట్రిక్ పూర్తి చేశాడు. నార్వే కోచ్ స్టాలే సోల్బాకెన్ స్టార్ స్ట్రైకర్ ఎర్లింగ్ హాలాండ్‌తో పాటు మరో 10 మంది రెగ్యులర్ ఆటగాళ్లకు ఈ మ్యాచ్‌లో రెస్ట్ ఇవ్వడంతో ఆ జట్టు అంతగా ప్రభావం చూపలేకపోయింది. 49వ నిమిషంలో నార్వేకు పెనాల్టీ లభించినప్పటికీ, జోర్గెన్ లార్సెన్ కొట్టిన షాట్‌ను ఫ్రాన్స్ కీపర్ మైక్ మైగ్నాన్ అద్భుతంగా అడ్డుకున్నాడు. ఇంజూరీ టైమ్‌లో ఫ్రాన్స్ యువ ఆటగాడు డెసిరె డౌయ్ నాలుగో గోల్ అందించడంతో ఆ జట్టు ఘన విజయం సొంతం చేసుకుంది. ఇదే గ్రూప్‌లో గోల్స్ మోత మోగించిన సెనెగల్ 5-0తో ఇరాక్‌ను చిత్తుగా ఓడించి నాకౌట్ అవకాశాలు సజీవంగా నిలుపుకుంది.

**బెల్జియం భారీ విజయంతో..**

ప్రపంచకప్‌లో వరుస డ్రాలతో నిరాశపరిచిన బెల్జియం ఎట్టకేలకు ఫామ్ అందుకుంది. గ్రూప్-జి ఆఖరి పోరులో 5-1 గోల్స్ తేడాతో న్యూజిలాండ్‌ను చిత్తు చేసింది. ఈ భారీ గెలుపుతో బెల్జియం గ్రూప్ టాపర్‌గా నిలిచి నాకౌట్ దశకు దూసుకెళ్లింది. ఆ జట్టు తరఫున ఫార్వర్డ్ లియాండ్రో ట్రోసార్డ్ 28, 50వ నిమిషాల్లో రెండు గోల్స్‌తో మెరవగా, స్టార్ ప్లేయర్లు కెవిన్ డి బ్రూయిన్ (66వ ని), రొమేలు లుకాకు (86వ ని), అలెక్సిస్ సేలేమేకర్స్ (90ం4వ ని) చెరో గోల్ కొట్టారు.



## గుజ్జుల వెంకటమ్మ పార్థివదేహానికిపూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన టీపీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి

**నర్సంపేట జూన్ 27 ప్రజా తీర్పు**

నర్సంపేట మున్సిపాలిటీ మహేశ్వరం 15వ వార్డుకు చెందిన మాజీ నర్సంపేట పి ఎ సి ఎస్ చైర్మన్ గుజ్జుల మాధవరెడ్డి తల్లి కీ,,శే,, గుజ్జుల వెంకటమ్మ నిన్న మరణించగా వారి పార్థివదేహానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన నర్సంపేట నియోజకవర్గ టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి నెక్కొండ సర్పంచ్ మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లావుడ్యా తిరుమల్ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి నెక్కొండ మేజర్ గ్రామ 1వ వార్డ్ సభ్యులు మెరుగు విజయ్ రిటర్డు కరెంట్ ఏ ఈ చల్లా రగోత్తం రెడ్డి చల్లా పాపి రెడ్డి తదితరులు పార్థివదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి

**నర్సంపేట జూన్ 27 ప్రజా తీర్పు**

ముచ్చింపుల్ల గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు మాజీ ఎంపీపీ ఊడుగుల సునీత ప్రవీణ్ గౌడ్ మేనల్లుడు ఆకుల సహస్ర - మధు కుమార్తె "హిరణ్మయి" మొదటి పుట్టినరోజు వేడుకలు హన్మకొండ లోని శారద గార్డెన్ లో నిర్వహించగా ఈ కార్యక్రమానికి హాజరై కేక్ కట్ చేయించి చిన్నారి ని ఆశీర్వదించిన వరంగల్ జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి లిబిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్ , మాజీ వైస్ ఎంపీపీ పాలేపు రాజేశ్వర్ రావు వీరి తో పాటు గ్రామ పార్టీ అధ్యక్షులు కక్కెర్ల కృష్ణ, పులి రవి తో పాటు పార్టీ నాయకులు ఈ పుట్టినరోజు కార్యక్రమం లో పాల్గొన్నారు.



## పాకిస్థాన్‌పై భారత్ భారీ విజయం

ఎఫ్ఐహెచ్ ప్రో లీగ్‌లో భారత హాకీ జట్టు మరోసారి దుమ్మురేపింది. శుక్రవారం అర్ధరాత్రి జరిగిన మ్యాచ్‌లో భారత్ 7-1తో పాకిస్థాన్‌ను చిత్తుగా ఓడించి మూడు రోజుల వ్యవధిలో ఆ జట్టుపై వరుసగా రెండో విజయాన్ని నమోదుచేసింది. భారత్ నుంచి సుఖ్‌జీత్ (20వ నిమిషంలో), హర్మన్‌ప్రీత్ (26వ) హార్దిక్ (34వ), జుగ్‌రాజ్ (35వ), అభిషేక్ (41వ), రాజ్‌కుమార్ (44వ), దిల్‌ప్రీత్ (54వ) గోల్స్ చేయగా పాక్ తరఫున అబూ మహ్మద్ (13వ) ఒక్కడే గోల్ కొట్టాడు.



## గెలిస్తేనే నిలిచేది.. నేడు ఆస్ట్రేలియాతో భారత్ ఢీ

### రా. 7 నుంచి స్టార్ స్పోర్ట్స్‌లో.

మహిళల ప్రపంచకప్‌లో భారత అమ్మాయిలు అత్యంత కఠిన సవాల్‌కు సిద్ధమయారు. ఆదివారం భారత జట్టు ప్రఖ్యాత లార్డ్స్ వేదికగా ఆరుసార్లు చాంపియన్స్ ఆస్ట్రేలియాతో అమీతుమీ తేల్చుకోనుంది. సెమీస్ చేరాలంటే ఉమెన్ ఇన్ బ్లూ ఈ మ్యాచ్‌లో గెలవాల్సిందే. గ్రూప్-ఏలో భారత్‌తో పాటు సౌతాఫ్రికా సైతం సెమీస్ రేసులో ఉన్న నేపథ్యంలో టీమిండియాకు విజయం తప్ప మిగతా ప్రత్యామ్నాయాలేమీ లేవు. అయితే సెమీస్ రేసులోనే ఉన్న దక్షిణాఫ్రికా భవితవ్యం కూడా భారత్ చేతిలోనే ఉంది. ఇరుజట్లు 4 మ్యాచ్‌లాడి మూడింట గెలిచినప్పటికీ నెట్న్‌రేట్ విషయంలో హర్మన్‌ప్రీత్ కౌర్ సేన (ం2.268).. సఫారీ (ం0.734)ల కంటే మెరుగ్గా ఉండటం వారికి కలిసొచ్చేదే. భారత్, ఆసీస్ మ్యాచ్ కంటే ముందే సౌతాఫ్రికా.. బంగ్లాదేశ్‌తో ఆడుతుంది. ఈ మ్యాచ్‌లో గనుక బంగ్లా.. సఫారీలకు షాకిస్తే అప్పుడు సెమీస్ రేసు త్రిముఖ పోటీ అవుతుంది. అప్పుడు నెట్న్ రేట్ కీలకంగా మారుతుంది. దక్షిణాఫ్రికా గెలిచి ఆస్ట్రేలియా చేతిలో భారత్ ఓడితే మాత్రం వన్డే ప్రపంచ చాంపియన్లకు భంగపాటు తప్పదు. మిడిలార్డర్, ఫీల్డింగ్ వైఫల్యాలతో సతమతమవుతున్న టీమిండియా.. టోర్నీలో ఓటమెరుగని ఆస్ట్రేలియాతో పోరులో ఏం చేసేనో మరి!



## ఆ హీరోతో నటించాలంటే చాలా భయమేసింది.. ఆయన స్టార్ స్టేటస్ చూసి టెన్షన్ పడ్డా.. నభా నటేష్..



ప్రస్తుతం తెలుగులో చేతినిండా సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్న హీరోయిన్ నభా నటేష్. నిజానికి ఎప్పుడో ఇండస్ట్రీలో స్టార్ డమ్ అందుకోవాల్సిన ఈ అమ్మడు అనుకోకుండా జరిగిన ప్రమాదంతో సినిమాలకు దూరమైంది. కొన్నాళ్ల గ్యాప్ తర్వాత ఇండస్ట్రీలోకి రీఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. టాలీవుడ్ హీరోయిన్ నభా నటేష్ ఇప్పుడు చాలా బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆమె నాగబంధం అనే చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషన్లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె తన కెరీర్, రాబోయే ప్రాజెక్టులు, వివిధ సహనటులతో కలిసి పనిచేసిన అనుభవాలపై ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. ప్రధానంగా, కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ తో తన తొలి సినిమా షూటింగ్ అనుభవం గురించి ఆమె మాట్లాడారు. ప్రస్తుతం నాభా నటేష్ నాగబంధం అనే చిత్రంలో నటిస్తున్నారు. ఈ కథ తనని ఎంతగానో ఆకట్టుకుందని, పాత జానపద కథలను, ఫెయిరీ టేల్స్ ను గుర్తుచేస్తుందని ఆమె తెలిపారు. గతంలో ఏ చిత్రంలోనూ అన్వేషించని కొన్ని అంశాలను నాగబంధం ద్వారా చూపించనున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ చిత్రంతో పాటు స్వయంభు అనే మరో ఫాంటసీ చిత్రంలో కూడా ఆమె నటిస్తున్నారు. నాగబంధం కన్నా ముందే స్వయంభుకు సంతకం చేశానని, మైథలాజికల్ లేదా పీరియాడిక్ స్పేస్ లో తనకు అదే తొలి అనుభవమని నాభా నటేష్ వివరించారు.స్వయంభు సెట్స్ లోకి అడుగుపెట్టినప్పుడు, కాస్ట్యూమ్స్ ధరించినప్పుడు టైమ్ ట్రావెల్ చేసిన భావన కలిగిందని, ఆ వాతావరణం చాలా అందంగా ఉందని ఆమె అన్నారు. స్వయంభులో తన పాత్ర పార్వతితో పోలిస్తే చాలా భిన్నంగా, శక్తివంతంగా ఉంటుందని తెలిపారు. స్వయంభులో తన సహనటుడు నిఖిల్ సిద్ధార్థతో కలిసి పనిచేసిన అనుభవం గురించి మాట్లాడుతూ, ఆయన చాలా సరదాగా, ప్రతిభావంతుడిగా, కష్టపడే తత్వం కలవాడు అని అన్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020